



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 85 | తే. 2-7-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 85 | Date : 2-7-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


# రాష్ట్రాభివృద్ధి- తెలుగువారిని అందలం ఎక్కించటమే కూటమి లక్ష్యం

- రాష్ట్రంలో ప్రజాభీష్టం ప్రకారమే కూటమి ప్రజా ప్రభుత్వ పాలన
- పొదుపులో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శం
- నేరస్థులకు వంతపాడే రాజకీయ పార్టీలు మనకెందుకు
- సైకో సహకారంతోనే గొడ్డలి పార్టీ నేతల మాటలు, చేతలు
- మావిగన్ అన్న వ్యక్తులు రాజధానికి రౌడీల్లా దండయాత్రలు
- నెల్లూరు జిల్లా పున్నపువారిపల్లెలో "పేదల సేవ" కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు







**గూడూరు,జూలై 1 (వార్తాప్రభ) :** రాష్ట్రాభివృద్ధితో పాటు తెలుగువారిని అందలం ఎక్కించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాభీష్టం మేరకే సుపరిపాలన అందిస్తున్నామని వివరించారు. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం పున్నపువారిపాలెంలో బుధవారం పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజా వేదిక సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...."ప్రజలు చూపిస్తున్న అభిమానంతో పడుతున్న కష్టాన్ని మర్చిపోతున్నాం. గత పాలకులు నెల్లూరు జిల్లాను అశాస్త్రీయంగా విభజించారు. గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చి నెరవేర్చాం. సైదాపురం, కలవాయి మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో కలిపాం. ప్రజల అభీష్టం ప్రకారమే పరిపాలన జరగాలి. పెత్తందారీ వ్యవస్థకు చోటు లేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఆశాస్త్రీయంగా జరిగినల్లాల విభజనను సవరి ంచాం. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగు నింపాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నాం. సామాజిక బాధ్యతగానే ప్రతీ నెలా 1వ తేదీన కనీస అవసరాలు తీర్చుకోలేని ఆపన్నులకు పెన్షన్ అందిస్తున్నాం. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు సహా 28 కేటగిరీల లబ్దిదారులకు పెన్షన్లు అందిస్తూ వారిని ఆదుకుంటున్నాం. పేదల జీవన ప్రమాణాలను పెంచాలనే లక్ష్యంతో పీ4 కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నాం. ఇప్పటి వరకూ రూ.68,598 కోట్ల మేర పెన్షన్ల కింద కూటమి ప్రభుత్వం పంపిణీ చేసింది. ప్రతీ నెలా 62.20 లక్షల మందికి రూ.2,712 కోట్లు పెన్షన్లకు చెల్లిస్తున్నాం.' అని సీఎం అన్నారు.

**పొదుపు ఉద్యమానికి డ్వాక్రా మహిళలే దిక్సూచి..** గడిచిన రెండేళ్ల ప్రయాణంలో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయటంతో పాటు వ్యవస్థలను గాడిలో పెట్టామని, సంక్షోభాలు, సమస్యలను దాటుకుని ప్రజలకు మేలు చేసేలా అనునిత్యం పనిచేస్తున్నామని అన్నారు. 'గత పాలకులు ఐదేళ్ల పాటు విధ్వంసం చేశారు... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రెండేళ్ల లోనే అన్ని పనులూ చేసేశామని మేం చెప్పటం లేదు. కానీ శుభారంభం చేశాం. గత అవినీతి పాలనను మార్చి రాష్ట్రంలో మళ్లీ సుపరిపాలన తీసుకువచ్చాం. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఆన్‌లైన్‌లో సేవలను అందిస్తూ ప్రజల చేతిలోకి పౌర సేవలను తీసుకువచ్చాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించగలుగుతున్నాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి, మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో లాంటి వివిధ పథకాలను అమలు చేశాం. పేదల జీవన ప్రమాణాలు పెంచి వారికి అండగా నిలవాలనేది కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. సంపన్నులైన 10 శాతం మంది అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ4 కార్యక్రమం చేపట్టాం. ఆర్థిక అసమానతలు తొలగించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు నా జీవితాన్ని అంకితం చేశాను. లక్ష మందికి పైగా మార్గదర్శులు, 10 లక్షలకు మందికి పైగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని అన్ని విధాలా సహకారం అందిస్తున్నారు. మహిళలను పారిశ్రామిక, వ్యాపార వేత్తలుగా తయారు చేసేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. పొదుపు ఉద్యమంలో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అందుకే బ్యాంకులు కూడా డ్వాక్రా మహిళలకు పెద్ద ఎత్తున రుణాలు అందించేందుకు ముందుకు వస్తున్నాయి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**రాష్ట్రంలోనే అగ్రగామిగా నెల్లూరు జిల్లా..** 'రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ఆకాంక్ష. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లుగా చేసి అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిలో సంపద సృష్టిలో నెల్లూరు జిల్లా దేశంలోనే అగ్రగామి జిల్లాగా మారుతుంది. రామాయపట్నం పోర్టు, కృష్ణపట్నం పోర్టు, దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ వస్తున్నాయి. రామాయపట్నం వద్ద బీపీసీఎల్ లక్ష కోట్లతో రిఫైనరీ పెడుతోంది. ఇఫ్కో కిసాన్ సెజ్ లో కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. ఇప్పటికే గూడూరు ప్రాంతంలో 27 మెగా పరిశ్రమలు వచ్చాయి. మెగా ఫర్నిచర్ పార్కు కూడా ఏర్పాటు కాబోతోంది. మన రాష్ట్రంలోనే ఉన్న శ్రీసిటీ దేశ పారిశ్రామిక ప్రాంతాలకు ఆదర్శం. గత పాలకుల వల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడులు పారిపోయాయి. ఇప్పుడు కూటమిపై నమ్మకంతో పెట్టుబడి దారులు తిరిగి వస్తున్నారు. జాతీయ రహదారి కారిడార్లు, 4 లేన్ రైల్వే ట్రాక్ కూడా మన ప్రాంతం నుంచి వెళ్లేలా ప్రాజెక్టులు వస్తున్నాయి. అన్ని పోర్టులకూ రైల్వే లైన్లను అనుసంధానించి ఈ ప్రాంతాన్ని లాజిస్టిక్స్ కేంద్రంగా తయారు చేస్తాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**నీటి భద్రతపై నిరంతరం శ్రద్ధ...** 'సాగునీటికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. 36 ప్రాజెక్టులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసేలా కేలండర్ విడుదల చేశాం. ఇప్పటికే సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.24 వేల కోట్లు ఖర్చు చేశాం. ఈ ప్రాంతానికి అత్యంత కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు ఇస్తాం. ఇంకా రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్ ఉండగానే గత పాలకుడు ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేశారు.

## ఆధారాలు లేని ఆరోపణలు సహించం.. సోషల్ మీడియా దుర్వినియోగంపై పవన్ హెచ్చరిక!

- వాక్ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేయొద్దని పవన్ హెచ్చరిక
- ఆధారాలు లేని ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు సహించబోమని స్పష్టం
- సైబర్ వేధింపుల బాధితుల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు
- ఆధారాలతో ఫిర్యాదు చేస్తే బీఎన్ఎస్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు



**విజయవాడ,జూలై 1 (వార్తాప్రభ) :** సోషల్ మీడియా దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాక్ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. ఒకరి హక్కులను మరొకరు హరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును స్వాగతిస్తామని, కానీ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సహించబోమని స్పష్టం చేశారు. మత విశ్వాసాలను దెబ్బతీయడం రాజ్యాంగం కల్పించిన హక్కు కాదని పవన్ అన్నారు. వ్యక్తిగత దూషణలు, చంపేస్తామని బెదిరించడం, దేవుళ్లు, దేవతలపై ఉద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. నిర్మాణాత్మక విమర్శలను ప్రభుత్వం ఎప్పుడూ స్వాగతిస్తుందని చెప్పారు. సైబర్ వేధింపులు, పరువు ప్రతిష్ఠలను దెబ్బతీసే చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని పవన్ పేర్కొన్నారు. నేరస్థులకు కులం, మతం ఉండదని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్..

- జిల్లాలో 2,55,107 మంది ఫించన్లు లబ్ధిదారులకు రూ 112.49 కోట్లు పంపిణీ.
- పండుగ వాతావరణంలో పేదలు సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ.
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...





**నూజివీడు, జూలై 1 (వార్తాప్రభ) :** జిల్లాలో 2,55,107 మంది ఫించన్లు దారులకు రూ 112.49 కోట్లు అందిస్తున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. నూజివీడు మండలం పడమర దిగవల్లి గ్రామంలో బుధవారం పేదలు సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఇంటింటికి వెళ్ళి కుటుంబ సభ్యులను ఆప్యాయతగా పలకరిస్తూ, గ్రామ, వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకుని కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కారం చేసారు. కొంత మంది ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించి, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పింఛన్లు సొమ్మును లబ్ధిదారులకు అందజేశారు. ముందుగా మహిళలు, గ్రామప్రజలు మంత్రి కొలుసు పార్థసారధి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ భారత దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ఎన్టీఆర్ బరోసా సామాజిక పెన్షన్లు అత్యధికంగా అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అపార అనుభవం, పరిపాలనా ధక్షతతో రాష్ట్రాని గాడిలో పెడుతూ పేదలు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఎన్నికలు సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని పెన్షన్లు పెంచి అందచేస్తున్నామని అన్నారు. కేంద్రప్రభుత్వం నుండి మొదటి విడతగా రాష్ట్రానికి 80 వేలు ఇండ్లు త్వరలో మంజూరు కానున్నాయని, గ్రామీణ ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అర్హులకు పింఛన్లు మంజూరుకు ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని, త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదు సంవత్సరాలు సమయం పడితే, తొలి సంతకంతో పెన్షన్లు మొత్తాన్ని పెంచామన్నారు. ప్రతీ నెల మొదటి తేదీన పెన్షన్లుదారులు ఇంటింటికి వెళ్ళి ఉదయాన్నే పెన్షన్లు సొమ్మును అందించడం జరుగుతుందని తెలిపారు. 1వ తేదీ ఆదివారం సెలవు వస్తే ఒకరోజు ముందుగానే పింఛన్లు సొమ్ము అందిస్తున్నామని అన్నారు. పేదలుపట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో కేవలం రూ 600 నుండి రూ 2 వేలు పింఛన్లు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. మన రాష్ట్రంలో వృద్ధులకు రూ 4 వేలు, దివ్యాంగులకు రూ 6 వేలు, కిడ్నీ ఇతర వ్యాధిగ్రస్తులకు రూ 10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ 15 వేలు అత్యధిక మొత్తంలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు అందించి ఆ కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు షేక్ సంసిద్దీన్, వివిధ శాఖలు అధికారులు, స్వర్ణగ్రామ సచివాలయ, వివిధ శాఖలు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మండల ప్రముఖులు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, వివిధ సామాజిక పింఛన్లు లబ్ధి దారులు వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యం

**ప్రభుత్వ పాఠశాలల్లో నో అడ్మిషన్ బోర్డులు కనిపించాలి**

**మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా విద్యార్థులకు ఇంటి పట్టాలు అందజేత**



**రేణిగుంట,జూలై 1 (వార్తాప్రభ) :** విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవం-ంలో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ 2 సెంట్ల మేర ఇంటి పట్టాలు అందజేశారు. శ్రీకాళహస్తి నియోజకవం-ంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి అత్యుత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతితో పాటు ఇంటి స్థలం మంజూరుకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు.




# ఈఏపీసెట్ స్టేట్ ర్యాంకులతో ఆదిత్య జయకేతనం





**కాకినాడ,జూలై 1 (వార్తాప్రభ) :** ఏపీఈఏపీసెట్ - 2026 ఫలితాలలో ఆదిత్య విద్యార్థులు అత్యున్నత స్టేట్ ర్యాంకులు సాధించి ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో ఆదిత్య శిక్షణాపటిమను, ఆధిక్యతను మరొక్కమారు నిర్ద్వంద్వంగా ఋజువుచేసారు. ఏపీఈఏపీసెట్(ఇంజనీరింగ్, అగ్రికల్చర్) స్టేట్ ఫలితాలలో కె. సత్యనారాయణ 4 వ ర్యాంకు, జి. సృజన్ 32 వ ర్యాంకు, ఎన్. శ్రీ సాయి వైభవ్ 60 వ ర్యాంకు,ఎమ్. అస్మిత 62 వ ర్యాంకు, జి. సాయి అభినవ్ 69 వ ర్యాంకు, పి. విస్మయ 70 వ ర్యాంకు, ఎమ్. అభిరామ్ రాజు 81 వ ర్యాంకు, బి. సాయి లక్ష్మీ తన్మయ్ చౌదరి 94 వ ర్యాంకు,సత్యం భువన చంద్ర 95వ ర్యాంకు, ఎమ్. రామ్ జీ అంభేద్కర్ 98 వ ర్యాంకును సాధించారు. ఇంకా 108, 109.. మరెన్నో అత్యుత్తమ, అత్యధిక ర్యాంకులను విద్యార్థులు సాధించారు. అత్యున్నత స్టేట్ ర్యాంకులు సాధించి, ఆదిత్య ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో అగ్రగామినని ఋజువు చేసుకొందని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్. శేషారెడ్డి అన్నారు. విద్యార్థుల స్థాయిని బట్టి ప్రణాళికలు రూపొందించటం వల్లనే ఇలాంటి అద్భుత విజయాలను ఆదిత్య విద్యార్థులు సాధిస్తున్నారని ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కె. దీపక్ రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు అత్యుత్తమ స్టేట్ ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల హాస్టల్ డైరక్టర్ ఎన్. లక్ష్మీరాజ్యం, ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ ఎన్. శృతి, డైరక్టర్ ఎన్. సుగుణ, ఐఐటి ప్రిన్సిపాల్ జె. మెయిన, కో-ఆర్డినేటర్ కె. లక్ష్మీకుమార్, అకడమిక్ డైరక్టర్ ఎస్. వి. రాఘవరెడ్డి,ఎస్. పి. గంగిరెడ్డి,పి. సత్యనారాయణ రెడ్డి, ఐఐటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎమ్. ఫణీంద్ర మరియు ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపకవర్గాన్ని అభినందించారు.

## అంకితభావంతో కూడిన సేవ కు ప్రతీక వైద్యులు



**హనుమాన్ జంక్షన్,జూలై 1 (వార్తాప్రభ) :** అంకితభావం మానవత్వంతో కూడిన సేవలకు ప్రతీక వైద్యులు అందుకే వైద్యో నారాయణో హరి అంటారని లయన్స్ అధ్యక్షుడు మత్తి సాంబశివరావు అన్నారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా వైద్యులను ఘనంగా సత్కరించారు. నిష్ణాతులైన డాక్టర్ మత్తి శ్రీరామ్, డాక్టర్ చె న్నుపాటి యోగిత, డాక్టర్ వీరమాచినేని స్వరాజ్యం, డాక్టర్ సాయి వల్లి శ్రీలను ఘనంగా సత్కరించారు. వ్యక్తిగత జీవితం కంటే సేవలే ప్రాధాన్యతనిస్తూ ఎందరికో ప్రాణదాతలైన వైద్యులు పూజ్యనీయులని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పంచకర్ల రమేష్ చక్రవర్తి, మూల్పూరి సాయి కళ్యాణి, కార్యదర్శి అక్కినేని రాఘవేంద్రరావు, సీనియర్ లయన్స్ సభ్యులు మేడికొండ బుచ్చి పాపయ్య, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, చలసాని వెంకటేశ్వరరావు, నందూరి శర్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు కలపాల రంగారావు, అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, కల్లేపల్లి నారాయణరావు, గూడపాటి రత్న శేఖర్, మల్లంపాటి గాంధీ, తమిరి రమేష్, బోయపాటి పూర్ణచంద్రరావు, వీరమాచినేని నాగయ్య, తుమ్మల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు

## ఈఏపీసెట్-2026 ఫలితాలు విడుదల



**కాకినాడ,జూలై 1 (వార్తాప్రభ) :** ఏపీ ఈ ఏపీ సెట్ ఫలితాలు బుధవారం విడుదల అయ్యాయి. జేఎన్టీయూకే వీసీ,ఈ ఏపీ సెట్ ఛైర్మన్ ప్రో. సియేస్ఆర్కే ప్రసాద్, కన్వీనర్ మోహనరావు కాకినాడ జేఎన్టీయూకే ప్రాంగణంలో విడుదల చేశారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశ పరీక్షలకు మొత్తం ,2,58,545మంది పరీక్ష వ్రాయగా 1,82,317(70.52%)మంది ఇంజినీరింగ్. అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశాలకు అర్హత సాధించారు.అగ్రికల్చర్, ఫార్మసీ కి,70,929మంది పరీక్ష వ్రాశారు.వీరిలో 63,546(89.59%) అర్హత సాధించారు. ఇంజినీరింగ్ లో 2,58,545 మంది వ్రాయగా 1,82,317(70.52%) అభ్యర్థులు అర్హత సాధించారు. బాలురు 1,00,844(69.63%), బాలికలు81,473(71.65%),అగ్రికల్చర్లో బాలురు 14,707 (90.22%),బాలికలు 48,839(89.40%) విజయం సాధించారు. తాడేపల్లికి చెందిన జొన్నల రోషన్ మణిదీప్ రెడ్డి మొదటి ర్యాంక్,శ్రీకాకుళం జిల్లా పొందూరు విద్యార్థిని కోరుకొండ శ్రావ్య ద్వితీయ, పల్నాడు జిల్లా బెల్లంకొండ విద్యార్థిని వెన్న ప్రవీణ్ కుమార్ రెడ్డి తృతీయ ర్యాంక్ సాధించారు. మొదటి పది ర్యాంకింగులతో బాలురు హవా కొనసాగగా. ఇద్దరు బాలికలు వున్నారు. ఈఏపీసెట్ ఫలితాల్లో అనకాపల్లి జిల్లా ప్రధమ స్థానంలో ఆఖరు స్థానంలో వైఎస్సార్ కడప జిల్లా నిలిచిందని ఏపీఈఏపీసెట్ -2026 చైర్మన్,వీసీ ప్రసాద్ తెలిపారు.

## ఏపీ ఈఏపీసెట్-2026లో వొమ్మంగి విద్యార్థి సంచలనం

● 108వ ర్యాంకు సాధించిన దేవారపు సురేంద్ర



**కాకినాడ, జూలై 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఈఏపీసెట్-2026) ఫలితాల్లో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వొమ్మంగి గ్రామానికి చెందిన విద్యార్థి దేవారపు సురేంద్ర రాష్ట్ర స్థాయిలో 108వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటాడు. బుధవారం విడుదలైన ఫలితాల్లో సురేంద్ర 82.4771 మార్కులు సాధించి రాష్ట్రవ్యాప్తంగా 108వ ర్యాంకు దక్కించుకున్నాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన సాధారణ కుటుంబం నుంచి వచ్చిన సురేంద్ర ఈ అత్యుత్తమ ర్యాంకు సాధించడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. సురేంద్ర విజయంతో అతని తల్లిదండ్రులు దేవారపు సురేష్, సునీత, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా కృషి, పట్టుదలతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని సురేంద్ర నిరూపించాడని స్థానికులు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు సురేంద్రను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ప్రతి ఇంటికి సంక్షేమం... ప్రతి కుటుంబానికి భరోసా -- కూటమి ప్రభుత్వ లక్ష్యం...

– పెడన ఎంఎల్ఏ కృష్ణ ప్రసాద్...



**కృత్తివెన్ను,జూలై 1 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేట గ్రామంలో కూటమి నాయకులు మరియు సచివాలయ సిబ్బందితో కలిసి బుధవారం పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీన అవ్వా తాతలకు పెన్షన్ అందించడం కూటమి ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న బాధ్యతకు నిదర్శనమన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా పెడన. నియోజకవర్గంని ప్రతి ఇంటికి చేరుకుని ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, అభివృద్ధి మరియు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ హామీ ఇచ్చారు.

## డిగ్రీ లెక్చరర్ లుగా పదోన్నతులు కల్పించండి

● విద్య మంత్రి లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేసిన ఎపిజీఈఎ మహిళా విభాగం

● పదోన్నతులపై స్పందించిన మంత్రి నారా లోకేష్



**అమరావతి,జూలై 1 (వార్తాప్రభ) :** జూనియర్ కళాశాలల లెక్చరర్లకు డిగ్రీ లెక్చరర్ లుగా పదోన్నతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్. పామర్తి లీలావతి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వినతి పత్రం అందచేశారు. గత 13 సంవత్సరాల నుండి పదోన్నతులు లేక వ్యధ చెందుతున్నామని, నెట్, స్లెట్, పీ హెచ్ డీ వంటి ఉన్నత అర్హతలు కలిగి ఉండి కూడా డిగ్రీ లెక్చరర్ లుగా పదోన్నతులు లేకుండా అనవసర జాప్యం చేస్తున్నారని వివరించారు. తమతో పాటు జూనియర్ లెక్చరర్స్ గా 2012 నియామకం పొందిన వారు తెలంగాణా రాష్ట్రం లో 2016 లో డిగ్రీ లెక్చరర్ లుగా పదోన్నతులు పొంది 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేయగా ఎలాంటి అడ్డంకులు లేకపోయినా తాము నష్టపోయామని 100 మంది అధ్యాపకుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రివర్యులు నారా లోకేష్ కు అందచేశారు. స్పందించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈనెల 5 వ తేదీ లోపు డీపీసి నిర్వహించి అందరికీ పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన మంత్రి నారా లోకేష్ కు సంఘ సభ్యులు డాక్టర్ రెడ్డి నీలవేణి, డాక్టర్ నాగేంద్రమ్మ, డాక్టర్ కిషోర్, డాక్టర్ జయరామ్, డాక్టర్ రాంబాబు, డాక్టర్ రామలింగేశ్వర రావు, సుధాకర్, వెంకన్న తదితర అధ్యాపకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రాణాలను కాపాడే వైద్యులు సమాజానికి నిజమైన సేవకులు

● డాక్టర్లను సత్కరించడం సమాజం బాధ్యత ● కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం





**రామచంద్రపురం, జూలై 1 (వార్తాప్రభ) :** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో సేవలందిస్తున్న వైద్యులను కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఘనంగా సత్కరించారు. కేకు కోసి, శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించి, ప్రాణాలను కాపాడే వైద్యులు సమాజానికి నిజమైన సేవకులని అన్నారు. దేవుని తర్వాత అంతటి గౌరవ స్థానం వైద్యులకే దక్కిందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు రాత్రింబవళ్లు అలుపెరగకుండా సేవలందిస్తున్న ప్రతి వైద్యుడి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. డాక్టర్లను గౌరవించడం, వారి సేవలను గుర్తించి సత్కరించుకోవడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని అన్నారు. వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదని, అది మానవత్వానికి ప్రతిరూపమైన మహోన్నత సేవ అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న వైద్యులు మరింత ఉత్సాహంతో సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. డాక్టర్స్ డే సందర్భంగా ఏరియా ఆసుపత్రిలోని వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, పట్టణ జనసేన అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, కంచుమర్తి బాబురావు, గడి గోవిందు, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ లోకనాథ్, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పదోన్నతులు వెంటనే చేపట్టాలి:-పి.ఆర్.టి.యు



**గంపలగూడెం,జూలై 1 (వార్తాప్రభ) :** పి.ఆర్.టి.యు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గడ్డం.నారాయణరావు ఆదేశాల మేరకు అందుబాటులో ఉన్న నాయకులతో గంపలగూడెంలో జరిగిన అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో,ముఖ్య అతిధిగా, విచ్చేసిన పి.ఆర్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.యం.గిరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఖాళీగా ఉన్నా స్కూల్ అసిస్టెంట్,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ,లెక్చరర్ తదితర ఖాళీలను ప్రమోషన్లు ఇచ్చి భర్తీ చేయాలని,తర్వాత మిగిలిన పోస్టులను డి.ఎస్సీ ద్వారా భర్తీ చేయాలని పి.ఆర్.టి.యు ఎ.పి పక్షాన,ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినప్పటికి ఉపాధ్యాయుల ప్రమోషన్లు ఇవ్వక చాలా కాలామైందన్నారు.,ప్రమోషన్ తీసుకోవలసిన సమయంలో టెట్ పరీక్షకు ప్రిపేర్ కావలసి రావటం ఉపాధ్యాయ వర్గానికి జీర్ణం కానీ అంశమన్నారు, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి,ఇన్సర్వీస్ టీచర్లకు టెట్ రద్దు చేయించమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పి.ఆర్.సి కమిషన్ నియామకం, పెండింగ్ డి.ఎ ల చెల్లింపుల గురించి కూడా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు షేక్.నవాబ్ జానీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో,ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా. రాఘవరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి.రాజశేఖర్, పి.ఆర్.టి.యు ఎ.పి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మర్రి.ప్రభాకర్,రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షుడు ఆవుల.రాంబాబు, ఎన్టీఆర్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అట్లూరి.సుధాకరరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.ఎన్.ప్రసాద్,జిల్లా కార్యవర్గ సభ్యులు,వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## నవంబర్ తుఫానుల నుండి పంటలను రక్షించడమే లక్ష్యం...

● ఆళ్ల వెంకట గోపాల కృష్ణా రావు





**హనుమాన్ జంక్షన్, జూలై 1 (వార్తాప్రభ) :** రాష్ట్ర సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్లవెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ.... రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తూ, నీటి క్యాలెండర్ ప్రకారం జూన్ 1న గోదావరి డెల్టాకు, జూలై 1న కృష్ణా డెల్టాకు సాగునీటిని కలెక్టర్, ప్రజాప్రతినిధులు మరియు నీటి సంఘాల చైర్మన్ల చేతుల మీదుగా విజయవంతంగా విడుదల చేయడం జరిగిందన్నారు.

**ముందస్తు సాగు--తుఫానుల నివారణ....** జూలై ఆఖరి నాటికే వరి నాట్లు (ట్రాన్స్‌ప్లాంటేషన్) పూర్తి చేయడం ద్వారా, నవంబర్ 15 తర్వాత వచ్చే తుఫానుల బారిన పడకుండా పంటలను, రైతాంగాన్ని రక్షించడమే ఈ ముందస్తు నీటి విడుదల యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. కృష్ణా డెల్టా పరిధిలో కాలువల పూడికతీత, కట్టల బలపరచడం కోసం 'ఓ అండ్ ఎం' (ఓడవీ) నిధుల కింద ?46 కోట్లు ఖర్చు చేశామన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ?444 కోట్లు కేటాయించిందన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలోని 46 లక్షల మంది రైతులకు 3,125 కోట్లను ప్రభుత్వం ఇప్పటికే నేరుగా వారి ఖాతాల్లో జమ చేసిందన్నారు. ప్రస్తుతం పులిచింతలలో ఉన్న 32 టీఎంసీల నీటిని సమగ్రంగా వాడుకుంటూ, జూలై 15 తర్వాత పట్టిసీమ ద్వారా వచ్చే గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించి నీటి కొరత లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతోందన్నారు.

**రైతులకు విజ్ఞప్తి...** రాబోయే కాలంలో 'ఎల్ నినో' ప్రభావం ఉండే సంకేతాలు ఉన్నందున, మచిలీపట్నం నుండి అవనిగడ్డ వరకు ఉన్న రైతాంగం అంతా నీటిని వృధా చేయకుండా, పొదుపుగా వాడుకోవాలన్నారు. సాగునీటి సంఘాల ప్రతినిధులు చొరవ తీసుకుని చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా కృషి చేసి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ల వెంటగోపాల కృష్ణారావు కోరారు.

## ఘనంగా లయన్స్ డాక్టర్స్ డే సెలబ్రేషన్స్




**విస్సన్నపేట,జూలై 1 (వార్తాప్రభ) :** స్థానిక లయన్స్ క్లబ్ విస్సన్నపేట ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ ను లయన్స్ అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు కార్యదర్శి సిజెడబ్ల్యుకే బాబు కోశాధికారి జువ్వా అప్పారావు తదితర లయన్స్ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ బి హెలినా డిప్యూటీ సివిల్ సర్జన్ ఏరియా హాస్పిటల్ నూజివీడు, డాక్టర్ కే రాజగోపాల్, డాక్టర్ ఎం శ్వేత పల్స్ కేర్ ఆస్పటల్ విస్సన్నపేట, డాక్టర్ కే సాగర్ అవిన్య హాస్పిటల్ విస్సన్నపేట, లయన్ డాక్టర్ ఏ రాజగోపాల్ వెంకటేశ్వర హాస్పిటల్ విసన్నపేట, లయన్ డాక్టర్ కే శ్రీనివాసరావు మెడికల్ ఆఫీసర్ తెల్లదవరపల్లి, డాక్టర్ వి స్వాతి మెడికల్ ఆఫీసర్ ఏ కొండూరు లను పట్టు శాలువాలతో సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో సన్మానించారు. విశిష్ట అతిథి లయన్ డాక్టర్ బి రామిరెడ్డి ఎంబిబిఎస్ సీనియర్ ఫిజీషియన్ ప్రజా వైద్యశాల విస్సన్నపేట, ఆత్మీయతదులు లయన్ డాక్టర్ ఎన్టీ వెంకటేశ్వరరావు డిస్ట్రిక్ట్ యాక్షన్ టీం లయన్ డాక్టర్ వీర్ల కిరణ్ జోన్ చైర్మన్ లు హాజరయ్యారు, సీనియర్ లయన్ మెంబర్ డాక్టర్ బండి గోపాలరావు, లయన్ పల్లెపాశీలక్ష్మయ్య ల జన్మదినోత్సవ ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, టెలికాం నరసింహారావు వెంకటరెడ్డి, ముంగా జయరాజు, బాబు అరుణ కుమారి, నెక్కలపు సు- బ్బారావు బద్రీనాథ్ శివరామకృష్ణ సూరి రాజు మందపాటి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్ మెన్ పై చర్యలు తీసుకోండి..

గూడూరు కూటమి నాయకులు



**పెడన,జూలై 1 (వార్తాప్రభ) :** గూడూరు కూటమి నాయకులు గ్రామస్తులు గూడూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో శివరామకృష్ణ అధ్యక్షతన బుధవారం నాడు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభకు స్పెషల్ ఆఫీసర్ గూడూరు స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో శైలజ కుమారి పాల్గొని గూడూరు గ్రామాభివృద్ధికి తీసుకోవలసిన అంశాలు త్రాగునీరు డ్రైనేజ్ విద్యుత్ ఇలా పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు గ్రామస్తులు గ్రామంలో లైన్ మాన్ అందుబాటులో లేకపోవడం ఫోన్ కాల్స్ స్పందించుకోవడం నిర్లక్ష్యం వలన గ్రామస్తులు గర్భిణీ స్త్రీలు పిల్లలు రాత్రి సమయంలో కరెంట్ లేని సమయాల్లో నానా అవస్థలకు గురవుతున్నారని విచారించి అతనిపై తమ చర్యలు తీసుకోవాలని లేదా అతని స్థానంలో మరొకరిని నియమించాలని కోరారు. ఈ గ్రామ సభ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు తలుపుల కృష్ణ టిడిపి జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్ ఏ బేగ్ మాజీ సర్పంచ్ పోతన రామోజీ టిడిపి మండల కార్యదర్శి యర నాగ వెంకట ప్రసాద్ గుమస్తా ప్రసాద్ పాల్గొన్నారు

## పల్లెపాలెం హైస్కూల్ నందు మెరైన్ పోలీసులతో రిప్ కరెంట్స్ పై అవగాహన....



**కృత్తివెన్ను,జూలై 1 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు మెరైన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు రిప్ కరెంట్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రిప్ కరెంట్స్ అనేది ఒడ్డు నుండి సముద్రం వైపుకు వేగంగా ప్రవహించే నీటి ప్రవాహం అని, ఎవరూ కూడా మద్యం సేవించి గాని మత్తు పదార్థాలు తీసుకుని గాని సముద్రంలో లోనికి ఈతకు వెళ్లరాదని మెరైన్ పోలీసులు ఉన్నచోటనే సురక్షితంగా స్నానాలకు వెళ్లాలని అలాగే విద్యార్థులకు మెరైన్ పోలీస్ స్టేషన్ లపై అవగాహన కల్పించడం జరిగింది. మెరైన్ పోలీస్ స్టేషన్లు తీర ప్రాంతాలలో ఎక్కడెక్కడ ఉన్నాయి ఎక్కడ సురక్షితంగా ఉంటుంది స్నానాలు చేయడానికి అలాగే చొరబాటు దారులు రాకుండా ఈ మెరైన్ పోలీసులు ఏమి చేస్తారు అనేక విషయాలపై మెరైన్ పోలీస్ స్టేషన్ ఒర్లగొంది తిప్ప సబ్ ఇన్స్పెక్టర్ ఫణి కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు టీవీవీ ప్రసాదు యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పినీడి సూర్యప్రకాష్ మరియు ఉపాధ్యాయులు ఏసు పాదం, మురళీకృష్ణ ప్రభ రేఖ దుర్గా జ్యోతి కానిస్టేబుల్స్ ఆనందరావు వెంకటరాజు తాండవ కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత...



**కృత్తివెన్ను,జూలై 1 (వార్తాప్రభ) :** నిడమర్రుపోడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులందరికీబుధవారం స్టడీ మెటీరియల్ ను అందించడం జరిగింది. 14 వేల రూపాయల విలువైన ఈ పుస్తకాలను ఇదే పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న తలసిల మురళీ కృష్ణ ఆర్థిక సహకారంతో అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జే వీరాంజనేయులు బి వీరాస్వామి కే సుబ్రహ్మణ్యం, ఎస్ ఏడుకొండలు యు పురుషోత్తం బి కిశోర్ పాల్గొన్నారు...

## ఇకపై వెంకన్న భక్తులకు ఉచిత ప్రయాణం....



**గుడ్లవల్లేరు,జూలై 1 (వార్తాప్రభ) :** ఆ గ్రామానికి వెళ్లాలంటేనే మోకాలు లోతు గోతులతో నానా అగచాట్లు పడేవారు భక్తులు. మెయిల్ సంస్థ వారి చొరవతో ఆ గ్రామానికి రోడ్డు నిర్మించేసరికి భక్తులు తండోపతండాలుగా వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. అదే భక్తులకు ప్రయాణంలో ఎలాంటి అవరోధం ఏర్పడకుండా ఉండేందుకు మరొక సరికొత్త సదవకాశాన్ని మెయిల్ సంస్థ వారు ఏర్పాటు చేశారు. ఇకపై మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి కౌతవరం చెక్‌పోస్ట్ వద్ద నుంచి వెళ్లేందుకు భక్తులకు ఉచిత ప్రయాణం ఏర్పాటు చేశారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు ఎలక్ట్రిక్ బగ్గీని స్వామివారి ఆలయానికి బహుకరణగా ఇచ్చారు. ఎలక్ట్రిక్ బగ్గీని క్రిష్ణారెడ్డి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని అందించినట్లు నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తెలిపారు. ఆ దంపతుల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# సంపాదకీయం

## జనసేనలో గ్రౌండ్ పాలిటిక్స్ స్టార్ట్... !

రాజకీయాల్లో ఎలాంటి వ్యూహాత్మక ఎత్తుగడలైనా పనిచేస్తాయి. ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క విధంగా ఈ వ్యూహాలు ఉంటాయి. తాజాగా జనసేన నియోజకవర్గాల వారీగా పాలిటిక్స్‌ను ముందుకు తీసుకువెళ్లాలని నిర్ణయించింది. అవి కూడా పార్లమెంటు స్థానాలను దృష్టిలో పెట్టుకుని చేరికల కమిటీలను ఏర్పాటు చేశారు. అదేసమయంలో జనసేన పాత నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ఇవన్నీ నియోజకవర్గాల వారీగా చేపట్టిన చర్యలే.రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాలు చేయాలని పార్టీలు భావిస్తాయి. రాష్ట్రస్థాయిలో నాయకులను ఎంపిక చేసుకు ని బాధ్యతలు అప్పగించడం కూడా తెలిసిందే. అయితే.. తొలిసారి జనసేన మాత్రం పార్లమెంటు నియోజ కవర్గాల ను ప్రాతిపదికగా చేసుకుని రాజకీయాలకు శ్రీకారం చుట్టింది. దీనికి ప్రధాన కారణం.. రాష్ట్రస్థాయి కంటే కూడా.. క్షేత్రస్థాయిలో నాయకులకు ప్రాధాన్యం ఇస్తే.. పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుం దన్న కీలక సూత్రమే కారణం!.ఇప్పటి వరకు దాదాపు అన్ని పార్టీలు రాష్ట్రస్థాయిలోనే రాజకీయాలు చేస్తున్నాయి. కానీ, పార్లమెంటరీ నియోజకవర్గాలను తీసుకుని అధ్యయనం చేయడం ద్వారా ఆ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో ఉన్న నాయకుల లోటు పాట్లతోపాటు.. వారికి ఇవ్వాల్సిన ప్రాధాన్యం ఇస్తున్నామా లేదా అనే విషయంకూడా పార్టీకి తెలుస్తుంది. ఇదే ఫార్ములాను జనసేన అనుసరిస్తోంది. తద్వారా జెండా మోసిన వారికి మరింత అవకాశం లభిస్తుందని జనసేన అధినేత చెబుతున్నారు.కీలకమైన ఓటు బ్యాంకు కదలాలంటే క్షేత్రస్థాయిలో నాయకులు బలంగా ఉండాలి. ఈ తరహా ఓటు బ్యాంకు కోసమే జనసేన ఇప్పుడు క్షేత్రస్థాయి పాలిటిక్స్‌కు ప్రాధాన్యం పెంచింది. ఉదాహరణకు గిరిజన ప్రాంతాల్లో ఆ వర్గానికే ప్రాదాన్యం ఇవ్వనున్నారు. ఎస్సీ నియోజకవర్గాల్లో వారికే అవకాశం కల్పించను న్నారు. జనరల్ నియోజకవర్గాల్లో కూడా.. ఎక్కువగా ఉన్న జనాభాకు ప్రాధాన్యం ఇస్తారు. అటు పార్టీలోను, ఇటు పదవుల విషయంలోనూ.. ఇలా చేయడం ద్వారా క్షేత్రస్థాయి నాయకుల్లో తాము ఎదగాలన్న కసి మరింత పెరిగి అది అంతిమంగా పార్టీని డెవలప్ చేసుకునేందుకు ఉపయోగపడుతుంది. ఈ వ్యూహంతో నే జనసేన క్షేత్రస్థాయి రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేసిన కలెక్టర్ లక్ష్మీశ,



**విజయవాడ పశ్చిమ జులై 1 : (వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా తూర్పు డెల్టా కాలువలకు 3200 క్యూసెక్కుల నీటిని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ బుధవారం విడుదల చేశారు. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనూరాధ, ఆంధ్రప్రదేశ్ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, ఎమ్మెల్యే సుజన చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పాల్గొన్నారు..ఎగువన వర్షాలు లేకపోవడంతో, ఖరీఫ్ సాగు అవసరాల కోసం పులిచింతల ప్రాజెక్టు నుంచి ఈ నీటిని మళ్లించి విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కృష్ణ డెల్టాలో పుష్కలంగా రైతులు పంటలు పండించాలని ఆకాంక్షించారు. 3200 క్యూసెక్కుల నీటిని నేడు కృష్ణ తూర్పు డెల్టాకు విడుదల చేసామని తెలిపారు.. ఏరువాక కార్యక్రమం తరువాత నీటి విడుదల అనేది రైతులకు ఆనందించదగ్గ రోజని కలెక్టర్ వెల్లడించారు.. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కృష్ణమ్మకు పసుపు, కుంకుమ సారే సమర్పించారు ఏపీలో ఇప్పటికే రైతులకు ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులను అందించిందని ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు తెలిపారు జులై 1 న నీటి విడుదల ఉంటుందని చెప్పినట్టే నేడు మంత్రి నిమ్మల రామానాయుడు మార్గదర్శకత్వంలో కలెక్టర్ నీటిని విడుదల చేశారన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎల్ నినోపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారని ఆ కారణంగా మంత్రి నిమ్మల రామానాయుడు ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని గోపాలకృష్ణ పేర్కొన్నారు..

## శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరిపినట్లు ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి సి ఎస్ మరియు టిపి ఒన్ టౌన్ ఒ భవానిపురం డివిజన్ అధ్యక్షులు గానుగుల యుగంధరాచార్య హాజరై, విద్యార్థులకు వైద్య వృత్తి పట్ల అవగాహన, ఆసక్తి కలిగేవిధంగా ప్రసంగించారు. వైద్యుల సత్కారకార్యక్రమంలో భాగంగా డా. వి. శ్రవణ్ కుమార్ (ప్రజావైద్యాశాల),డా. కే రవిశంకర్ (శ్రీహోమియో క్లినిక్ ),డా. కే సాయి దీపక్, డా. కే శ్రీగిరి ( మీనాక్షి హాస్పిటల్స్ )మరియు డా. జి శాంత కుమారి (శాంతి క్లినిక్ ) వైద్యులను ఘనంగా సత్కరించారు.సత్కారం కార్యక్రమం అనంతరం సత్కారగ్రహీతలు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ భవిష్యత్ లో వైద్య వృత్తి చేపట్టి సమాజానికి సేవలు చెయ్యాలి అని,మన రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తయారు చేయటం లో తమవంతు కృషి చెయ్యాలని విద్యార్థులను ఉత్సహ పరిచారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎమ్ శ్రీమతి జ్యోత్స్న, బి నాగమణి, షాలిని, ఖమర్ జహాన్,సుధీర్ కుమార్, సునీత, శ్రీమన్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ పశ్చిమ 45వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాలతో పశ్చిమ నియోజకవర్గంలోని 45వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం డివిజన్ అధ్యక్షుడు పేరం సత్యనారాయణ, డివిజన్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్. బేగ్, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ బెవర సాయి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎం.ఎస్. బేగ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.డివిజన్ అధ్యక్షుడు పేరం సత్యనారాయణ మాట్లాడుతూ, 45వ డివిజన్‌లో ప్రతి అర్హుడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.డివిజన్ ప్రధాన కార్యదర్శి సుభాని మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చేందుకు కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఒ బూత్ ఇంచార్జెస్ గౌరి ఎంరెడ్డి, మనోహర్ అప్పారావు, అబ్రహం, వంశీ, శాంతి పాటు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలిసి పని చేద్దాం... కలిసి నేర్చుకుందాం... సమస్యలను పరిష్కరిస్తూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతం చేద్దాం

### డిప్యూటీ డీఈఓ, సెంట్రల్ ఈఆర్వో, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేస్తూ, ఒకరికొకరు సహకరించుకుంటూ, ఎదురయ్యే సమస్యలను పరస్పరం పంచుకుని పరిష్కరించుకుంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయవచ్చని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, సెంట్రల్ ఈఆర్వో, డిప్యూటీ డీఈఓ ధ్యానచంద్ర తెలిపారు.బుధవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిని పరిశీలించేందుకు పాయకాపురం, పాత రాజరాజేశ్వరి పేట, గాంధీనగర్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు అందించారు.ముందుగా గాంధీనగర్‌లోని కందుకూరి కళ్యాణ మండపంలో ఏఈఆర్వో, పర్యవేక్షణ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి. సత్యకుమారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న బీఎల్ఓలతో మ్యాపింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియపై ప్రత్యక్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా తెలుసుకున్నారు. అదే సమయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ఈఆర్వోలు, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మూడు నియోజకవర్గాల ఏఈఆర్వోలు, బీఎల్ఓలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన దిశానిర్దేశం చేశారు.ప్రతి బీఎల్ఓ ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కార మార్గాలను అందరికీ తెలియజేస్తూ, ఒకరు నేర్చుకున్న విధానాన్ని మిగతావారితో పంచుకోవాలని సూచించారు. అలాగే ఏఈఆర్వోలు, సూపర్వైజర్లు స్వయంగా ఒక ఎన్యుమరేషన్ ఫారాన్ని మ్యాపింగ్ చేసి, డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్వహించడం ద్వారా ఎదురయ్యే సాంకేతిక అంశాలను అర్థం చేసుకుని, బీఎల్ఓలకు సులభంగా మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. దీనివల్ల ఎస్ ఐ ఆర్ ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందన్నారు.విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అన్ని నియోజకవర్గాల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ, బీఎల్ఓలకు మ్యాపింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియపై నిరంతరం అవగాహన కల్పిస్తూ పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం పాయకాపురం ప్రాంతంలో ఏఈఆర్వో చీఫ్ సిటీ ప్లానర్, కె. సంజయ్ రత్నకుమార్, బీఎల్ఓల పనితీరును పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఓటరు నింపిన ఎన్యుమరేషన్ ఫారాన్ని స్వీకరించారు. ఏఈఆర్ఓ కే.సంజయ్ రత్నకుమార్, అక్కడికక్కడే మ్యాపింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేసిన పని తీరును పరిశీలించారు.ప్రతి అర్హత కలిగిన ఓటరును ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టకుండా నిర్ణీత గడువులోపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పూర్తి చేయాలని, ఇందుకు అవసరమైన సహకారం అందిస్తూ ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు.

## నగరాల కార్పొరేషన్ మాజీ చైర్మన్ మరుపిళ్ళ తిరుమలేష్ జయంతి సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ





**విజయవాడ పశ్చిమ జులై 1: (వార్తా ప్రభ ప్రతినిధి)** నగరాల కార్పొరేషన్ మాజీ చైర్మన్ మరుపిళ్ళ తిరుమలేష్ 61వ జయంతి సందర్భంగా తిరుమలేష్ కుటుంబ సభ్యులు మరుపిళ్ళ ఎల్లాజీ తదితరుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ ప్రశంసించారు. బుధవారం కొత్తపేటలోని ఎస్ కే పి వి హిందూ హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు తిరుమలేష్ జయంతి సందర్భంగా పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. తొలుత తిరుమలేష్ పేరిట ఏర్పాటు చేసిన భారీ కేక్ ను విద్యార్థులచే కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాద్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఎస్.కె.పి. వి.వి. హిందూ హైస్కూల్ ట్రస్ట్ చేస్తున్న కృషిని అభినందించారు. ఇటువంటి చరిత్ర కలిగిన హైస్కూల్లో తిరుమలేష్ జయంతి సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు అందజేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, హిందూ హై స్కూల్ కమిటీ ముఖ్యులు మోహన్ రావు, టి. శ్రీనివాస్, డాక్టర్ వి. నారాయణరావు,తెలుగుదేశం సీనియర్ నాయకురాలు బంక నాగమణి, గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పాల మాధవ్, తెలుగుదేశం నాయకులు సోలంకి రాజు, కోగంటి రామారావు, పిళ్ళా శ్రీనివాసరావు, దాడి మురళి, రేగళ్ల లక్ష్మణరావు, తెలుగు యువత పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు రాళ్లపూడి మాధవ్, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్లు సుకాసి కిరణ్, బెవర సాయి సుధాకర్, కరణం దివాకర్, మాజీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, నగరాల సామాజిక వర్గ ప్రముఖులు పోతిన రాము, పొట్నూరి సునీల్ పలువురు టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పలు డివిజన్ల అధ్యక్షులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డాక్టర్ రాజ్‌కుమార్ 33వ జయంతి సందర్భంగా పలుచోట్ల అన్నదానం



**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దివంగత డాక్టర్ రాజ్‌కుమార్ 33వ జయంతిని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులు, మిత్రులు పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగాచిగురు ఆనంద పిల్లల ఆశ్రమంలో సుమారు 200 మంది పిల్లలకు మధ్యాహ్న భోజన వసతి కల్పించడం జరిగింది. అలాగే ఎస్ కే సి వి చిల్డ్రన్స్ ఆశ్రమంలో సుమారు 300 మంది పిల్లలకు అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. వెంకటపాలెం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాల్లో ఆకుల విజయ్ కుమార్, ఆకుల దినేష్ కుమార్, భాస్కర్ రేపల్లి, శ్రీకాంత్,వెంకట్, తేజ,వంశీ, కళ్యాణ్,ఖాజా,ఎం. రవీంద్ర,వంశీ,అవినాష్, పులి కార్తీక్, ఆత్మూరి సూర్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం ద్వారా డాక్టర్ రాజ్‌కుమార్ స్మృతిని గౌరవించుకోవడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. బుడమేరు వరదల సమయంలోనూ, కరోనా కష్టకాలంలోనూ పేదలకు డాక్టర్ రాజకుమార్ ఎనలేని సేవలను అందించారని కొనియాడారు . ఎంతోమంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయ సహకారాలు అందజేశారని చెప్పారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్ పి చిన్ని



**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి నెల ఒకటో తేది రాగానే పేదవాడి ఇంటి తలుపు తట్టే పెన్షన్ పండుగ ఈ నెల 51 వ డివిజన్ లో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివానాద్ చిన్ని ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు.ఎప్పటిలాగే ఒకటో తేదీ రాగానే కూటమి ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పండుగ మొదలయ్యింది.కానీ ఈసారి పెన్షన్ పంపకం లో నేరుగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివానాద్ చిన్ని నేరుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొని పెన్షన్ దారులను కలిసి వారి సమస్యలు క్షేమ సమాచారం తెలుసుకున్నారు. మీకు పెన్షన్ పరంగా, ఆరోగ్యం మరియు స్థానిక సమస్యలు ఏమున్న తన దృష్టికి తీసుకు రావాలని వాటిని తక్షణమే పరిషకృతమయ్యేలా తాను తన తోటి నాయకులు,తన సిబ్బంది కృషి చేస్తారని అన్నారు..పెన్షన్ అందించిన అనంతరం ఎమ్ పి కేశినేని శివానాద్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమం అని ఇక్కడికి వచ్చి ఇలావీళ్ళని కలిసి ఈ పెన్షన్ కార్యక్రమం లో పాల్గొనడం చాలా సంతోషం గా ఉందని ఇక మీదట కూడా ఈ నియోజకవర్గం లోనే మరిన్ని కార్యక్రమాలు రూపుదిద్దే విధంగా ఆలోచిస్తున్నామని కూటమి పాలన లోనే పశ్చిమ నియోజకవర్గం యొక్క రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు....ఈ కార్యక్రమం లో ఎంపీ చిన్నితో పాటుగా వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ రావు, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుఖాసీ కిరణ్ కుమార్,బంక నాగమణి,కుంచెం దుర్గారావు, బెవర రవి కుమార్,దుర్గ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు సుఖాసీ సరిత,మరియు కూటమి పార్టీ ల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## సర్ ప్రక్రియపై ఎన్డీయే కార్యాలయంలో అవగాహన సదస్సు




**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ “సర్” ప్రక్రియపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం ఎన్డీయే కార్యాలయంలో ఏర్పాటు చేశారు..కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు యేదుపాటి రామయ్య, ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) కూటమి నేతలు ఈగల సాంబశివరావు, టీడీపీ మహిళా నాయకురాలు బంకా నాగమణి పాల్గొని మాట్లాడారు.. “సర్” ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం కూటమి నేతలపై ఉందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా సుజన మిత్రా కోఆర్డినేటర్లు, కూటమి నేతలు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు..

## ప్రెసిడెన్షియల్ ఆర్డర్-2025 అమలుపై ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం...



**మచిలీపట్నం, జులై 1 (వార్తా ప్రభ ప్రతినిధి):** పాఠశాల విద్యాశాఖలో ప్రెసిడెన్షియల్ ఆర్డర్--2025 అమలుకు సంబంధించి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో బుధవారం గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలు, సర్వీస్ అసోసియేషన్ల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.సమావేశంలో ప్రెసిడెన్షియల్ ఆర్డర్--2025 అమలు విధానంపై అధికారులు సమగ్రంగా వివరించారు. నూతన మార్గదర్శకాల ప్రకారం క్యాడర్ స్ట్రెంగ్త్, పోస్టుల పంపిణీ విధానంపై విస్తృతంగా చర్చించారు. ఉద్యోగులను వివిధ స్థానిక క్యాడర్లకు కేటాయించే విధానాన్ని వివరించి, అమలులో అనుసరించాల్సిన అంశాలను ప్రతినిధులకు తెలియజేశారు.అనంతరం ప్రెసిడెన్షియల్ ఆర్డర్--2025 అమలుకు ముందు గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలు, సర్వీస్ అసోసియేషన్ల ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు, సందేహాలను అధికారులు స్వీకరించి వాటిపై చర్చించారు. అమలు ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా చేపట్టేందుకు అన్ని వర్గాల సహకారం అవసరమని అధికారులు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాలు, సర్వీస్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాతృమూర్తికి వందనము

నవ మాసాలు మోసిన
కనుపాపలా చూసిన
సేవలెన్నో చేసిన
మాతృమూర్తికి వందనము
పాఠాలు బోధించిన
నిత్య సత్యాలు చెప్పిన
క్రమశిక్షణ నేర్పించిన
మాతృమూర్తికి వందనము
జోలపాట ఆలపించిన
మంచి నడతలు నేర్పిన
చిట్టి బొజ్జలు నింపిన
మాతృమూర్తికి వందనము
కుటుంబాన్ని సరిదిద్దిన
సంతతిని లాలించిన
త్యాగాన్ని చూపించిన



మాతృమూర్తికి వందనము
**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరం... ప్రతి ఇంటికీ ప్రభుత్వం అందిస్తున్న ఆపన్నహస్తం

**జగ్గయ్యపేట జులై 1 (వార్తప్రభ)** పట్టణంలోని 13వ వార్డు రంగస్వామి బజారులో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య). కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు నిజమైన ఆర్థిక భరోసాగా నిలుస్తోందని జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పేర్కొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని 13వ వార్డు రంగస్వామి బజారులో బుధవారం ఉదయం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ మొత్తాన్ని స్వయంగా వారి చేతికి అందజేశారు. ప్రతి లబ్ధిదారుని ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. పెన్షన్ అందుకున్న వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు ఇతర లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే శ్రీరాం



రాజగోపాల్ (తాతయ్య) కి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటి వద్దకే పెన్షన్ అందించడం వల్ల బ్యాంకులు, కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందులు తప్పి ఎంతో ఉపశమనం కలుగుతోందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకొని పరిపాలన కొనసాగిస్తోందని అన్నారు. దేశంలోనే అత్యధిక మొత్తంలో సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తున్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో ఉన్నవారికి, దివ్యాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా నిరంతరాయంగా పెన్షన్ అందించడం ద్వారా వారి జీవనోపాధికి భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్లు అందించే విధానాన్ని ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని, ఇది ప్రజల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. సంక్షేమ ఫలాలు ఎలాంటి అవినీతి, మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ప్రజలకు చేరేలా ప్రభుత్వం పారదర్శకంగా చర్యలు తీసుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. పేదల అభ్యున్నతి, మహిళా సాధికారత, యువతకు ఉపాధి, రైతుల సంక్షేమం, సామాజిక భద్రత వంటి ప్రతి అంశంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యత పెంపొందించడమే లక్ష్యం

**కర్లపాటి సమాజ సేవలో విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ**



**జగ్గయ్యపేట జూలై 01 (వార్తప్రభ)** విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాజంతో మమేకమై ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం ద్వారా సేవాభావం, సామాజిక స్పృహ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్‌పీయూ) కమ్యూనిటీ లెర్నింగ్‌లో భాగంగా పలుమార్లు తమ విద్యార్థులను కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కు పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బీటెక్ విద్యార్థి పొట్లపల్లి ప్రవీణ్ కుమార్ రెడ్డికి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలపై శిక్షణ అందించినట్లు చెప్పారు. శిక్షణలో సాధారణ, వృత్తి విద్యార్థులతో పరస్పర చర్చలు, విద్య--ఉపాధి అవకాశాలపై మార్గనిర్దేశం, గ్రామీణాభివృద్ధి, యువజన సాధికారత, నైపుణ్యాభివృద్ధి, స్వచ్ఛంద సంస్థల పాత్ర తదితర అంశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించినట్లు వివరించారు. విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం ద్వారా యువతకు అనుభవాత్మక శిక్షణ అందించే కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారుగత 25 సంవత్సరాలుగా గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, విద్య, జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సంక్షేమ రంగాల్లో ట్రస్ట్ విశేష సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో ప్రవీణ్ కుమార్ రెడ్డికి కమ్యూనిటీ లెర్నింగ్ పూర్తి చేసినందుకు ప్రశంసాపత్రం అందజేశారు. కగా ఈ కార్యక్రమంలో పర్సాంగి కరుణాకర్ తదితురులు పాల్గొన్నారు.

## పించన్ లబ్ధిదారులకు సకాలంలో పించన్ పంపిణీ

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం పాత రాజరాజేశ్వరిపేట పరిసర ప్రాంతాలని పర్యటించి ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఆ ప్రాంతాల్లో గల పింఛను లబ్ధిదారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా చెక్ చేసి పింఛన్ డబ్బులు అందించారు. వారితో మాట్లాడి వాళ్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతినెల పింఛను వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి, ప్రతినెలా ఇస్తున్న పింఛను తీరును పరిశీలించారు. ఆ ప్రాంతంలో గల ప్రజలతో స్వయంగా మాట్లాడి ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా? ఎంత పెన్షన్ వస్తుంది? ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అని మాట్లాడితెలుసుకున్నారు. ప్రతి నెల సమయానికి పెన్షన్ సిబ్బంది అందిస్తున్నారని ఎటువంటి సమస్యలు లేదని వారు తెలుపగా సంతృప్తి చెందారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అక్కడున్న పింఛన్ లబ్ధిదారులకు స్వయంగా తానే ఎఫ్ ఆర్ ఎస్ తీసి పింఛన్ డబ్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటల వరకు, సర్కిల్ వన్ పరిధిలో 19,751 పెన్షన్ లకు గాను 18,371, సర్కిల్ 2 పరిధిలో 25,147 పెన్షన్ లకు గాను 23,429, సర్కిల్ 3 పరిధిలో 19,860 పెన్షన్ లకు గాను 18,403, మూడు సర్కిల్స్ పరిధిలో మొత్తం 64,758 పెన్షన్ లకు 60,203 పెన్షన్ల పంపిణీ చేశారని, అంటే దాదాపు 92% పెన్షన్ పంపిణీ చేశారని తెలిపారు. తదుపరి పాత రాజరాజేశ్వరి పేట లోని జేపీ అపార్ట్మెంట్స్ ను పరిశీలించి అక్కడ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని, మురుగుపారుదలకు ఏమైనా అంతరాయం ఉంటే వెంటనే వాటిని తొలగించి మురుగుపారుదలకు ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ సత్యనారాయణ, సిడిఓ శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## డయాలసిస్ యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే**



**జగ్గయ్యపేట జులై 1 (వార్తప్రభ)** జగ్గయ్యపేట ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో కోహాన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ నిధుల ద్వారా రూ.16 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన రెండు నూతన డయాలసిస్ యంత్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా హాజరై డయాలసిస్ యూనిట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు స్థానికంగానే డయాలసిస్ సేవలు అందుబాటులో ఉండటం వల్ల సమయం, ప్రయాణ వ్యయం తగ్గడంతో పాటు మెరుగైన వైద్య సేవలు సకాలంలో పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కోహాన్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో రూ.16 లక్షల విలువైన రెండు డయాలసిస్ యంత్రాలను విరాళంగా అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. జగ్గయ్యపేట సీహెచ్‌సీ డయాలసిస్ యూనిట్‌లో ప్రస్తుతం మొత్తం 15 డయాలసిస్ యంత్రాలు ఉండగా, వాటిలో 11



యంత్రాలు కోహాన్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ సీఎస్ఆర్ ద్వారా అందించబడటం సంస్థ సామాజిక బాధ్యతకు నిదర్శనమని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం మరిన్ని సంస్థలు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. వైద్యుల దినోత్సవానికి ముందురోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రజల ఆరోగ్య పరిరక్షణలో విశేష సేవలు అందిస్తున్న వైద్యులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనదని, సమాజానికి వైద్యులు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోహాన్స్ లైఫ్ సైన్సెస్ వైస్ ప్రెసిడెంట్ ఎం. మురళీధర్, సీఎస్ఆర్ వింగ్‌కు చెందిన పి.వి. కృష్ణారావు, డీజీఎం సురేష్ మరియు కోహాన్స్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు వై. లక్ష్మి , జి. నాగేశ్వరరావు , కుటుంబరావు హాజరయ్యారు. వైద్యుల తరపున డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ ఎ. హరికృష్ణ (ఎం.ఎస్./ఎంఓ), డాక్టర్ ఆళ్ల హరీష్, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ సిల్కీ తేజ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు, వైద్య సిబ్బంది, కోహాన్స్ లైఫ్ సైన్సెస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## "ఎన్టీఆర్ భరోసాతో ప్రతీ గడపలో ఆనందం... ప్రతీ కుటుంబానికీ భరోసా!"

- "ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం!"
- "మాటలతో కాదు, చేతలతో నమ్మకం గెలుచుకుంటున్నాం"
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేద, బలహీన వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ పథకం ద్వారా ప్రతి అర్హుడికి గౌరవప్రదంగా పింఛన్ అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్ రాజా హైస్కూల్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ, "ఎన్టీఆర్ భరోసాతో ప్రతి గడపలో ఆనందం,ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నామన్నారు. సంక్షేమం అంటే ప్రచారం కాదనీ,బాధ్యత అని తెలిపారు. ప్రజల చెంతకు చేరినప్పుడే సంక్షేమానికి నిజమైన విలువ ఉంటుంది" అని అన్నారు. ప్రజల ఆశీర్వాదం, నమ్మకమే తమకు అతిపెద్ద బలమని పేర్కొంటూ, "ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే మా రాజకీయానికి అర్థం అని చెప్పారు. మాటలతో కాదు, చేతలతో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నామని పేర్కొన్నారు.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతి ఇంటి ముఖంలో చిరునవ్వు తీసుకురావడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని చిన్ని స్పష్టం చేశారు. ప్రజల ప్రేమాభిమానాలు తమపై మరింత బాధ్యతను పెంచుతున్నాయన్నారు. "తన పై ఆశీర్వాదం ఉన్నంత వరకు ప్రజాసేవలో నా స్పీడ్ తగ్గదనీ, ప్రజల కోసం ప్రజల మధ్యే ప్రజలతోనే తన ప్రయాణం నిరంతరం కొనసాగుతుందని ఎంపీ కేశినేని చిన్ని



పేర్కొన్నారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం, ఎంపీ కేశినేని చిన్ని పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ గడప వద్దకే చేరుతున్నాయని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో , వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఁ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు మల్లె ఈశ్వర,రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యాదర్శి ఎండీ ఫతుల్లాహ్, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుఖాసీ కిరణ్, దుర్గ గుడి ధర్మకర్త మండలి సభ్యులు సుఖాసీ సరిత,శాప్ డైరెక్టర్ సంతోష్,జిల్లా కార్యదర్శి పిళ్ళా శ్రీను, బంక నాగమణి,పశ్చిమ నియోజకవర్గం మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ఎండీ అన్సర్,ఐటీడీపీ చైతన్య,కుంచం బాలకృష్ణ,క్లస్టర్ సుబ్బారావు,క్లస్టర్ సుబ్బారెడ్డి, క్లస్టర్ ప్రభు దాస్,కో- క్లస్టర్ గంగాధర్,డివిజన్ ప్రెసిడెంట్లు ఎండీ జాహిద్,బెవర జోగేష్,నవిరి మహేష్,శ్రీరామ్,మహాబి,మల్లేశ్వరి,చిన్ని ,స్థానిక కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పెద్ద సంఖ్యలో పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పదోన్నతి నియామక పత్రాలు అందజేసిన జడ్పీ చైర్మన్, సీఈవోలు.



**మచిలీపట్నం జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం నందు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక , ముఖ్య కార్య నిర్వహణ అధికారి డా. జె .అరుణ చేతుల మీదుగా ముగ్గురికి పదోన్నతి నియామక పత్రాలను అందజేశారు. సీనియర్ అసిస్టెంట్లకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఉత్తర్వుల కాపీలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆనంద్ కుమార్ జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో షరతులు లేని సవరణలు చేయాలి

**మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలి- పెనుమత్స దుర్గాభవాని**



**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి )** రానున్న వర్షాకాల పార్లమెంటు సమా వేశాలలో చట్టసభల లో 33 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించేందుకు ఉద్దేశించి 2023 లో పార్లమెంట్లో ఆమోదం పొందిన నారి శక్తి వందన్ అధినీయం 2023 (ఎన్ ఎస్ వి ఏ 2023)బిల్లుని ప్రవేశపెట్టి చట్టరూపంలో అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఓర్సు భారతి అధ్యక్షతన స్థానిక లెనిన్ సెంటర్ లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గ భవాని మాట్లాడుతూ ?ఎన్ ఎస్ వి ఏ 2023 చట్టం అమలు కోసం 'జనగణన (సెన్సస్)' మరియు 'నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)' అనే రెండు షరతులతో ఆమోదించబడింది. ?దీని అర్థం జనగణన మరియు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తయినప్పుడు మాత్రమే ఎన్ ఎస్ వి ఏ అమలు చేయబడుతుంది ఈ ప్రక్రియ వలన మహిళా రిసర్వేషన్ నిరవధికంగా ఆలస్యమవుతుందనిఎన్ ఎస్ వి ఏ ?తో జనగణన మరియు నియోజకవర్గాల పునర్విభజనను ముడిపెట్టడం అనవసరమని, దశాబ్దాలుగా దీని కోసం పోరాడుతున్న భారతీయ మహిళలకు ఇది ఖచ్చితంగా అన్యాయం చేస్తుందని మా మహిళా సమాఖ్య ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ సంస్థ భావిస్తుందని. జనాభాలో దాదాపు సగభాగంగా ఉన్న మహిళలను పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల వంటి నిర్ణయాధికార సంస్థలకు దూరంగా ఉంచడం వల్ల ప్రజాస్వామ్యం అర్థరహితంగా మారుతుంది. ?కాబట్టి రానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో ఎన్ ఎస్ వి ఏ నుండి జనగణన మరియు నియోజకవర్గాల పునర్విభజనను వేరు చేస్తూ సవరణ చేసి, ఈ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. నగర కార్యదర్శి పంచదార్ల దుర్గంబ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ నేత్రిత్వంలోని బిజెపి ప్రభుత్వం మనువాద ఆలోచన విధానంలో మహిళలను వంటిటి కుదేలుగా మారుస్తూ చట్టసభలకు మహిళలను దూరం చేసే విధంగా నియోజకవర్గ పునర్విభజన, జనగణన ప్రక్రియకు ముడి పెడుతూ మహిళా రిజెర్వేషన్ బిల్లును నీరుగార్చే కుటిల ప్రయత్నాలను తిప్పి కొడుతూ వారికీ వంతపాడుతూ వస్తున్న రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య తరపున తగిన బుద్ధి చెప్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.సీతారావమ్మ,డి.పుష్ప ,మూలి ఇందిర, నిలాపు భాగ్యలక్ష్మి, అండిమాని నాగమణి, చింతాడ పార్వతి,సి హెచ్.అనిత, షైనీ,జి.మణి కుమారీ,సి హెచ్.వెళంగిని రాణి, బొర్రా గుణసుందరి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సేవలో కూటమి ప్రభుత్వం



**చేజర్ల జులై 01 (వార్తాప్రభ)** మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో మండల కేంద్రమైన చేజర్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్.సిరాజుద్దీన్ చేజర్ల మండల సొసైటీ అధ్యక్షులు బూదళ్ల వీరరాఘవ రెడ్డి చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సోమవరపు హజరత్తయ్య చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు ఆత్మకూరు వెంకటేశ్వర్లు దేవతి సుబ్బారావు కమలేష్ నాయుడు స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సిబ్బంది తేజస్విని రుబేద ఝాన్సీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న విద్యార్థి

**బంగారు మంగళసూత్రం దొరకగానే పోలీసులకు అప్పగించిన విద్యార్థి సాల్మన్**



**ఇబ్రహీంపట్నం,జులై 01(వార్తా ప్రభ ప్రతినిధి):** చదువుకుంటున్న విద్యార్థి సాల్మన్ నిజాయితీ తన చాటుకున్నాడు. సేకరించిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం రోడ్డుపై సాల్మన్ కు బంగారు మంగళసూత్రం దొరికింది. ఎవరు మంగళసూత్రం గురించి వెతుకుతూ కనిపించకపోయేసరికి నేరుగా పోలీస్ స్టేషన్లకు వెళ్లి మంగళసూత్రం దొరికిన విషయం చెప్పి పోలీసులకు అప్పగించాడు. సమాచారం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం విద్యార్థి సాల్మన్ ను నిజాయితీని ప్రత్యేకంగా అభినందించారు. నేటి పిల్లలు సాల్మన్ ను ఆదర్శంగా తీసుకోవాలని, నిజాయితీగా ఉండాలని తెలిపారు. మంగళసూత్రానికి సంబంధించిన వారెవరైనా తగిన ఆధారాలతో పోలీస్ స్టేషన్ కు వచ్చి సంప్రదించాలని పోలీసులు కోరారు.

## "తెల్లవారుజామునే పెన్షన్ల పండుగ...

**ఉదయం 7 గంటలకే లబ్ధిదారుల ఇంటి వద్దకు చేరిన సామాజిక భద్రత"**



**చంద్రగిరి, జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి):**చంద్రగిరి గ్రామపంచాయతీ పరిధిలోని రాయలవారి కోట ప్రాంతంలో వితంతువులు, వికలాంగులకు సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం ఉదయం 7 గంటలకే ప్రారంభమైంది. యూనిట్ ఇంచార్జ్ లోకేష్ రాయల్, బూత్ ఇంచార్జ్ కడియాల రవితేజ



యాదవ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇంటి వద్దకే చేరుకొని పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేశారు. ఉదయాన్నే పెన్షన్ అందుకోవడంతో తమ రోజువారీ అవసరాలు సకాలంలో తీర్చుకునే అవకాశం కలిగిందని వారు పేర్కొన్నారు. లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం కనిపించగా, ప్రభుత్వం పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పెన్షన్ పంపిణీని సమర్థవంతంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

## యువత నైపుణ్యాలకు వేదికగా 'యువ నైపుణ్య పోటీలు-2026'

AMARA RAJA
Gotta be a better way

**తిరుపతి, జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం--2026 సందర్భంగా యువతలో సాంకేతిక నైపుణ్యాలను వెలికితీసి ప్రోత్సహించే లక్ష్యంతో అమర రాజా నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో "యువ నైపుణ్య పోటీలు--2026" నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది భారత ప్రభుత్వం "కృత్రిమ మేధ (ఏఐ) మరియు డిజిటల్ నైపుణ్యాల ద్వారా యువత సాధికారత" అనే అంశంతో ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో, అమర రాజా గ్రూప్ సంస్థల సహకారంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. యువ సాంకేతిక నిపుణులు, సాంకేతిక శిక్షణ పొందుతున్న విద్యార్థులు, తమ ప్రతిభను నిరూపించుకోవాలనుకునే అభ్యర్థులకు ఈ పోటీలు ఉత్తమ వేదికగా నిలవనున్నాయి. పోటీల్లో పాల్గొనే వారికి తమ ప్రాయోగిక నైపుణ్యాలను ప్రదర్శించడంతో పాటు ప్రతిభను చాటుకునే అవకాశం లభించనుంది. ఈ పోటీల్లో ప్రోగ్రామబుల్ లాజిక్ కంట్రోలర్ మరియు హ్యూమన్ మెషిన్ ఇంటర్‌ఫేస్ ప్రోగ్రామింగ్, పారిశ్రామిక నియంత్రణ వ్యవస్థలు--మోటార్లు, ఏసీ డ్రైవ్‌లు, వెల్డింగ్, గాలి మరియు ద్రవ పీడన వ్యవస్థలు, ప్లంబింగ్, తాపన--వెంటిలేషన్--శీతలీకరణ (హెచ్‌వీఏసీ), ఎలక్ట్రానిక్ ముద్రిత వలయాల అమరిక వంటి విభాగాలు ఉన్నాయి. ఈ పోటీలు అమర రాజా నైపుణ్యాభివృద్ధి కేంద్రం పేటమిట్ట, దిగువమఘం కేంద్రాల్లో నిర్వహించబడతాయి. అనంతరం ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం సందర్భంగా జరిగే ప్రత్యేక కార్యక్రమంలో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు. ఈ పోటీలకు దరఖాస్తుల గడువును జూలై 10, 2026 వరకు పొడిగించినట్లు నిర్వాహకులు తెలిపారు. బయటి అభ్యర్థులకు నమోదు రుసుము రూ.500గా నిర్ణయించారు. ఆసక్తి గల అభ్యర్థులు గడువులోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు డీన్ -- 8712608589, సమన్వయకర్త --9704406884ను సంప్రదించాలని అమర రాజా నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్వాహకులు సూచించారు.

## ఇబ్రహీంపట్నంలో దొంగ నోట్ల హల్చల్

- 4 లక్షల 50వేల విలువైన దొంగ నోట్లు పట్టుకున్న పోలీసులు
- అనంతపురం నుండి దొంగ నోట్ల వచ్చినట్లు విచారణలో తేల్చిన పోలీసులు
- ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించిన పోలీసులు
- పరారీలో మరో ఇద్దరి నిందితులు
- మీడియా సమావేశంలో కేసు వివరాలు తెలిపిన డిసిపి గుణ్ణం రామకృష్ణ





**ఇబ్రహీంపట్నం, జులై 01(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నంలో దొంగ నోట్ల కలకలం సంచలనం కలిగించింది. దొంగ నోట్లు కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు ఇబ్రహీంపట్నం పోలీసులు. నిందితులను మీడియా ఎదుట హాజరు పరిచి కేసు వివరాలు తెలిపారు డిసిపి గుణ్ణం రామకృష్ణ. ఇబ్రహీంపట్నం ఖాజీ మన్యం సమీపంలో గుంజ మంగారావు( 40),వల్లభనేని పవన్ కుమార్( 31) ఇద్దరు నిందితుల వద్ద దొంగ నోట్లు ఉన్నట్టు సమాచారం తెలుసుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం దాడి చేసి వారి వద్ద నుండి 500 రూపాయల నోట్ల నకిలీ దొంగ నోట్లు స్వాధీనం చేసుకున్నారు. 4. 50. 000/- రూపాయిలు నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. వీరికి సహకరించిన మరో నిందితుడు రాజు పరారీలో ఉన్నట్టు తెలుస్తుంది. నిందితులను విచారించగా అనంతపురానికి చెందిన రాజా అనే వ్యక్తి మంగారావుకు బెంగళూరు జైల్లో పరిచయమయ్యాడు. అతని ద్వారా నకిలీ నోట్లను ఇబ్రహీంపట్నం తెచ్చి చలామణి చేయడం ప్రారంభించారు. గతంలో 3 సార్లు ఇదేవిధంగా చలామణి చేశారు. ఇప్పుడు కూడా అదే విధంగా చలమణి చేసే క్రమంలో పోలీసులకు చిక్కారు. మరో నిందితుడు అనంతపురం రాజా అనే వ్యక్తి దొరికితే గాని నకిలీ నోట్ల ముఠా గుట్టు పూర్తిగా తెలుస్తుందని డిసిపి తెలిపారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఇబ్రహీంపట్నం సీఐ, ఎస్సై, సిబ్బందిని అభినందించారు.

**500 నోటు గుబులు** నిందితుల నుండి 4, 50,000 తెలు స్వాధీనం చేసుకున్న, అసలు ఎంత తెచ్చారు, ఎంత చలామణి చేశారో అని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. గతంలో కూడా ఇలాగే చేశారని నిందితులు ఒప్పుకోవడంతో ఇబ్రహీంపట్నంలో 500 నోటు గుబులు ప్రారంభమైంది. తామ వద్ద ఉన్నవి అసలు నోట్లేనా.. నకిలీ నోట్ల... నీ ప్రజలు బేంబేలెత్తుతున్నారు.



గన్నవరం మండలం గన్నవరం గ్రామం గడ్డం వెంకటమ్మ ఇటీవలే మరణించగా నేడు జరిగిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు డా. వల్లభనేని వంశీ - **వార్తా ప్రభ, గన్నవరం**

## జీవో 143 రద్దు చేసిన తర్వాతే రాష్ట్రపతి ఉత్తర్వులు-2025 అమలు చేయాలి



**విజయవాడ, జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి):** వైద్య ఆరోగ్య శాఖలో సర్దుబాటుకు సంబంధించిన జీవో 143ను రద్దు చేయకుండా రాష్ట్రపతి ఉత్తర్వులు-2025ను అమలు చేయరాదని ఐఎన్‌టీయూసీ అనుబంధ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. విజయవాడ ఆటోనగర్‌లోని ఆయుష్ శాఖ కార్యాలయంలో రాష్ట్రపతి ఉత్తర్వులు-2025 అమలుపై వైద్య ఆరోగ్య శాఖాధికారులు గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలతో బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఐఏఎస్ అధికారులు చక్రధర్ బాబు, రోనంకి వెంకట రమణ, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తదితర అధికారులు పాల్గొన్నారు. ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం తరఫున ప్రతినిధులు తమ అభ్యర్థనలు, సూచనలను అధికారులకు సమర్పించారు. జీవో 143 కారణంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌వో)తో పాటు పలు కేడర్లలో పదోన్నతుల ప్రక్రియ ఏడాదికి పైగా నిలిచిపోయిందని, కోర్టు వివాదాలు కూడా తలెత్తాయని సంఘం పేర్కొంది. అందువల్ల ఆ జీవోను తక్షణమే రద్దు చేసిన అనంతరమే రాష్ట్రపతి ఉత్తర్వులు-2025ను అమలు చేయాలని కోరింది. అదేవిధంగా ఏఎన్ఎం, ఎంపిహెచ్ఎ, ఎల్టీ వంటి జిల్లా కేడర్లను జోనల్ పరిధిలోకి మార్చే ప్రతిపాదనను వ్యతిరేకించింది. జిల్లా, జోన్, మల్టీ జోన్, రాష్ట్ర కేడర్లను యథాతథంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్రపతి ఉత్తర్వుల అమలు ఉద్యోగులకు పదోన్నతి అవకాశాలను మెరుగుపరచేదిగా ఉండాలే తప్ప పోస్టుల రద్దుకు దారితీయకూడదని పేర్కొంది. ఉద్యోగులకు నష్టం కలిగించే ఎలాంటి నిర్ణయాన్నైనా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు 32 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేసినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. ఆస్కార్ రావు తెలిపారు. సీహెచ్‌వోలతో పాటు అన్ని కేడర్ల ఉద్యోగులకు తక్షణమే పదోన్నతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.డి.కె. సాగర్, నాయకులు దుర్గాప్రసాద్, సత్యనారాయణ బాబు, కొండపల్లి శ్రీనివాస్, ఎంవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుడే దైవం, కాపాడుకోవాలి!!

- వైద్యుల సేవ ప్రపంచానికి ఆదర్శం
- డాక్టర్లు సైతం మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి
- తెలంగాణ ప్లాంట్ సీజీఎం ముకుల్ రాయ్



**పెద్దపల్లి/గోదావరిఖని: జూలై 1 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండంలోని ఎన్టీపీసీ ధన్వంతరి వైద్యశాల జాతీయ వైద్యుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించింది. "బిహైండ్ ది మాస్క్: హూ హీల్స్ ది హీలర్స్" అనే ప్రత్యేక భావంతో జరిగిన ఈ కార్యక్రమం వైద్యుల సేవలను, వారి మానసిక వేదనను సమాజానికి తెలియజేసింది. తెలంగాణ ప్లాంట్ సీజీఎం ముకుల్ రాయ్ ముఖ్య అతిథిగా విచ్చేసి వైద్యుల కృషిని ప్రశంసించారు. మనీష్ అగర్వాల్ హాజరై వైద్య వృత్తి పవిత్రతను వివరించారు. ప్రభుత్వ సాధారణ వైద్యశాల ముఖ్య నివాస వైద్య అధికారి డాక్టర్ కృపా బి ప్రత్యేక అతిథిగా పాల్గొని తన అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమం మొక్కలు నాటడంతో ప్రారంభమై ప్రాణానికి, ప్రకృతికి ఉన్న బంధాన్ని చాటింది. ముఖ్య వైద్య అధికారి స్వాగతం పలుకుతూ వైద్యుల రేయింబవళ్ల శ్రమను కొనియాడారు. ప్రఖ్యాత వైద్యుడు బిధాన్ చంద్ర రాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. వైద్యుల త్యాగం, సమాజ ఆరోగ్య పరిరక్షణలో వారి పాత్రను తెలిపే ప్రత్యేక చిత్రాన్ని ప్రదర్శించి అందరి మనసులను తాకారు. మానసిక వైద్య నిపుణులు మాట్లాడుతూ, ఇతరులను కాపాడే వైద్యులు తమ మనసును కూడా కాపాడుకోవాలని హితవు పలికారు. మానసిక ఒత్తిడి నుండి బయటపడేందుకు విశ్రాంతి, కుటుంబంతో గడపడం ఎంత ముఖ్యమో వివరించారు. ముఖ్య అధికారులు, శాఖల పెద్దలు, దీప్తి మహిళా సమితి సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్యులకు అండగా నిలిచారు. కార్యక్రమం చివరన వైద్యుల కోసం ఆటపాటలు, సరదా కార్యక్రమాలు నిర్వహించి స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించారు. శస్త్ర చికిత్స గదిలోని ఒత్తిడిని మరిచి వైద్యులు కాసేపు ఆనందంగా గడిపారు. ప్రతి రోగి వెనుక ఒక వైద్యుడు, ప్రతి వైద్యుడి వెనుక ఒక కుటుంబం ఉందనే నిజాన్ని ఈ వేడుక గుర్తు చేసింది. వైద్యుల అంకితభావానికి, దయాగుణానికి, నిస్వార్థ సేవకు సమాజం తరఫున చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. వైద్యులను కూడా సమాజం పట్టించుకోవాలని, వారి మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని ఈ సభ బలంగా చెప్పింది. రామగుండం ఎన్టీపీసీ వైద్యశాల ఈ కార్యక్రమం ద్వారా వైద్యుల శ్రేయస్సు కోసం కొత్త ఆలోచనలకు నాంది పలికింది. వైద్యుడు దైవంతో సమానమని చెప్పడమే కాదు, ఆ దైవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మనందరిదేనని చాటి చెప్పింది.

## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా..... . డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి ని నియమించడం అభినందనీయం

- స్పెక్టరా లాబ్స్ అధినేత యువ పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు
పారిశ్రామిక వేత్తలకు పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**యాదాద్రి, జూలై 1, (వార్తాప్రభ) :** మహబూబ్ నగర్ జిల్లాలోని గురుకుంట అనే చిన్న గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి కష్టపడి ఉన్నత చదువులు చదివి అంతర్జాతీయ ఫార్మా రంగంలో ఎన్నో విజయాలు స్వంతం చేసుకున్న పాలమూరు ముద్దుబిడ్డ , ఫార్మ దిగ్గజం , ఎం ఎస్ ఎన్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి కి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా ప్రభుత్వం నియమించింది . నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించే గొప్ప మానవతావాది డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డిని యాదాద్రి దేవస్థానం చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి కుత్బుల్లాపూర్ కు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు ధన్యవాదాలు తెలిపారు . ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ ఎం ఎస్ ఎన్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి ఎంతో కష్టపడి ఎదిగిన వ్యక్తుల్లో ఒకరని మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఆయన మాలాంటి ఎంతోమందికి ఆదర్శమని అన్నారు . డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి ప్రత్యక్షంగా 20 వేలకు పై చిలుకు మందికి , పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న గొప్ప వ్యక్తి అని గతంలో రెడ్డీస్ ల్యాబ్ లో వారితో పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు . యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఛైర్మన్ గా డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డిని నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి , ఉత్తమ్ కుమార్ రెడ్డికి , కొండా సురేఖ కి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి , పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . యాదాద్రి దేవస్థానానికి ధర్మకర్తలుగా నియామకం అయిన అందరికి పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు .డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి సారథ్యంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం లెక్క యాదాద్రి దేవస్థానం కూడా అంతే స్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## "స్పందన"లో ఎంపీపీ అనగాని రవి జన్మదినోత్స వేడుకలు

**నిరాదరణలో గురవుతున్న దివ్యాంగుల జీవితాల్లో ఆశాకిరణం స్పందన "అనగాని"**




**గన్నవరం, జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గన్నవరం మండలం దావాజిగూడెంలోని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో గన్నవరం ఎంపీపీ అనగాని రవి జన్మదిన వేడుకలు బుధవారం మానసిక దివ్యాంగుల మధ్య అత్యంత ఆప్యాయంగా, మానవత్వానికి ప్రతీకగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనగాని రవి మాట్లాడుతూ, నా జన్మదినోత్సవం స్పందనలోని మానసిక దివ్యాంగుల మధ్య జరుపుకోవడం జీవితంలో ఒక ప్రత్యేకమైన అనుభూతిగా, అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. సమాజంలో నిరాదరణకు గురవుతున్న దివ్యాంగులను అక్కున చేర్చుకొని ఉచితంగా స్పందన సేవలు చెయ్యడం అద్భుతమని మన అందరూ సామాజిక బాధ్యతని అనగాని పేర్కొన్నారు. గన్నవరం ప్రాంతంలో దివ్యాంగుల కోసం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఉచితంగా ప్రత్యేక పాఠశాలను నిర్వహిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సేవలు నిజంగా అభినందనీయమని అనగాని కొనియాడారు. స్పందన ఇది మానసిక దివ్యాంగుల హృదయ స్పందన పేరుకి తగ్గట్టుగా సంస్థను ప్రేమ, ఓర్పు, సహనం, సేవాభావం, అంకితభావంతో ముందుకు నడిపిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ని, కార్యదర్శి సంకాబత్తుల రజిత వెంకట్ ని యం.పీ.పీ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి సేవా సంస్థలకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించి అండగా నిలవాలని అనగాని పిలుపునిచ్చారు. స్పందన విద్యార్థుల మధ్య జన్మదినోత్సం జరుపుకున్న అనగాని రవి కి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్పందన సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అనగాని రవి గారి పుట్టిన రోజు పురష్కరించుకొని స్పందన విద్యార్థులకు బిర్యానీతో కూడిన ప్రత్యేక భోజనం ఏర్పాటు చేసి, పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, వారితో మమేకమై స్పందన బాలలు ముఖాల్లో చిరునవ్వులు పూయించడం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## చేజర్ల లో సామాజిక పింఛన్లు పంపిణీ



**చేజర్ల జులై 01 (వార్తాప్రభ)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు ఆదేశాల మేరకు చేజర్ల గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ మండల టిడిపి నాయకులు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఇందులో భాగంగా చేజర్ల మండల తెలుగు యువత నాయకులు రావి కృష్ణారెడ్డి టీడీపీ నాయకులు తూమాటి వీరరాఘవ రెడ్డి బూత్ లెవల్ ఏజెంట్లు అరవ దామోదర్ రెడ్డి షేక్ నజీర్ ఆత్మకూరు పెంచలయ్య మరియు సచివాలయం సిబ్బంది నాయకులు పాల్గొని లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేయడం జరిగినది.

## ప్రభుత్వ భూముల్లో... అక్రమ నిర్మాణాలను చేపడితే సహించం.

**కాప్రా మండల తాసిల్దార్ మతిన్ హెచ్చరిక.**





**జవహర్ నగర్ జులై 1: (వార్తా ప్రభ)** జవహర్ నగర్ లోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేస్తే సహించబోమని కబ్జాదారుల పని పడతామని, అక్రమ దారుల ఆగడాలను ఇకపై సహించబోమని కాప్రా మండల తాసిల్దార్ మతిన్ హెచ్చరించారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు జరిగాయనే సమాచారం మేరకు కాప్రా మండల తాసిల్దార్ మతిన్ ఆదేశాల మేరకు బుధవారం గిర్ధవార్ సత్యన్నారాయణ ఆధ్వర్యంలో పలు అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా మతిన్ మాట్లాడుతూ సర్కారు భూములను అమాయక పేదలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులపై ప్రత్యేక నజరు పెట్టామని త్వరలోనే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇకపై జవహర్ నగర్ లో ఎలాంటి అక్రమ కట్టడాలను చేపట్ట రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వైద్యుల దినోత్సవం...

**ఎస్వీ వైద్య కళాశాలలో విశిష్ట సేవలందించిన వైద్యులకు ఘన సన్మానం**



**తిరుపతి, జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని ఎస్వీ వైద్య కళాశాల, రుయా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య రంగంలో విశేష సేవలందించిన అధ్యాపకులు, వైద్యులను అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు, రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు, సూపరింటెండెంట్ డాక్టర్ బి. మనోహర్ ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైద్య వృత్తి అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా మానవ సేవకు ప్రతీక అని పేర్కొన్నారు. పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు వైద్య విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న వైద్యుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని కొనియాడారు. ఫోరెన్సిక్ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ రామ్మోహన్, న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ వెంకటరమణలు వైద్య సేవలు, వైద్య విద్యాభివృద్ధికి అందించిన విశేష కృషిని గుర్తిస్తూ వారిని ప్రత్యేకంగా సత్కరించారు. వారి సేవలు భావితర వైద్యులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా పలువురు వైద్యులు, వైద్య అధ్యాపకులు, పీజీ వైద్య విద్యార్థులు సన్మానితులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.ఎస్.ఎన్. మూర్తి, డాక్టర్ ఎన్. మాధవీలత, వివిధ విభాగాల అధిపతులు, వైద్యులు, వైద్య అధ్యాపకులు, పీజీ వైద్య విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ లో పాల్గొన్న బుద్దా వెంకన్న



**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని38 వ డివిజన్ లో పేద ప్రజలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా మాజీ ఎంఎల్సీ, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బుద్దా వెంకన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు సురభి బాలు బూత్ కన్వీనర్ లు కొల్లిశారద దొడ్డి సత్తి బాబు చింతపల్లి సత్యనారాయణ కంభంపాటి దుర్గారావు అక్కరబోయిన చలపతి షేక్ భాషా షేక్ రంజాని తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గుడివాడ వారి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు



**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు సన్మానం చేసి అభినందించిన గుడివాడ పట్టణ బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు.. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్స్ డే సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ ఇందిరా దేవి గారిని సన్మానించి అభినందనలు తెలియజేసిన గుడివాడ పట్టణ బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు డా. మాచర్ల రామకృష్ణ (ఆర్.కె.) మాట్లాడుతూ డాక్టర్స్ డే సందర్భంగా మన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ఇందిరా దేవినీ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అని తెలియజేశారు. ప్రజల ఆరోగ్యాలను ఎల్లప్పుడూ కాపాడేందుకు ఎంతగానో శ్రమించే హీరోలే వైద్యులు. అలాంటి వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, అదేవిధంగా వైద్యం నారాయణ హరి అంటారు.. అలాంటి డాక్టర్లని మనం ఎప్పుడు గౌరవిస్తూ ఉండాలని, కోరేరు. ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ అధ్యక్షులు కోనేటి వెంకటేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బోనం గోపిక, నాగ దుర్గ, కొత్త చలపతి, గోపి, పట్టణ యువ మార్చ నాయకులు సాయి, స్వాతి, రీటా, బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ శ్యామలాంబ అమ్మవారి గ్రూపు దేవస్థానముల ఈవోగా యార్లగడ్డ..



**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా కైకలూరులోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శ్యామలాంబ అమ్మవారి గ్రూపు దేవాలయాల ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) బుధవారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 10 గంటలకు ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం వీరు గుడివాడ మెయిన్ రోడ్డులో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం మరియు బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము అలాగే అవనిగడ్డ గ్రూప్ దేవస్థానం ఈవోగా పనిచేయుచున్నారు. వీటితో పాటుగా నిన్న రిటైర్మెంట్ అయిన వి ఎన్ కే శేఖర్ దగ్గర నుండి బాధ్యతలు స్వీకరించారు. ట్రస్ట్ బోర్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, “శ్యామలాంబ అమ్మవారి సేవ చేసుకునే భాగ్యం కల్పించిన ప్రభుత్వానికి, పెద్దలకు కృతజ్ఞతలు. గ్రూపు దేవాలయాల అభివృద్ధే నా తొలి ప్రాధాన్యం. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం. ముఖ్యంగా దసరా నవరాత్రులకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తాం” అని అన్నారు.

# చంద్రాల పి హెచ్ సి లో ఘనంగా'డాక్టర్స్ డే' వేడుకలు

- డాక్టర్ ప్రియాంక, డాక్టర్.అరుణ ను శాలువాల తో సత్కరించిన విశ్వజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ ఎస్. లిల్లెమ్మ







**మైలవరం (చంద్రాల), జూలై 1 (వార్తాప్రభ) :** మైలవరం మండల పరిధిలోని చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విశ్వజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్, లయన్ సభ్యురాలు, అవార్డు గ్రహీత,రిటైర్డ్ తెలుగు టీచర్ ఎస్.లిల్లెమ్మ ఆధ్వర్యంలో బుధవారం ‘డాక్టర్స్ డే’ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్.అరుణ లకు లిల్లెమ్మ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.వైద్యులుగా సమాజాని కి అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, వారి సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు ఎస్.లిల్లెమ్మ తెలిపారు.భవిష్యత్తులోనూ ప్రజలకు ఇదే విధంగా సేవలందించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు స్థానిక 11వ వార్డ్ నందు పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గుడివాడ క్లస్టర్ 5 ఇంచార్జి సయ్యద్ జబీన్., ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో నూతన పింఛన్లు అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తుందని, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్రం దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సయ్యద్ గఫార్, పట్టపు చిన్న, అబ్దుల్ గని, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**–గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :**

# మీ ఇంటి బిడ్డగా కష్టాల్లో సహాయంగా ఉంటా : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ 6వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ.. ఇంటింటికీ వెళ్లి అందజేసిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** మీ ఇంటి బిడ్డగా అందుబాటులో ఉంటూ, కష్టాల్లో సహాయంగా ఉంటానని ప్రజానీకానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హామీ ఇచ్చారు. గుడివాడ పట్టణంలోని 6వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి లబ్ధిదారుడిని ‘నమస్తే, బాగున్నారా’ అంటూ ఆత్మీయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే రాము పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యేకు ఆశీస్సులు అందించారు. పలుచోట్ల ఎమ్మెల్యే సరదా మాటలతో లబ్ధిదారులు, కూటమి నేతల్లో నవ్వులు పూయించారు. పర్యటనలో భాగంగా పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పంద్రాజు సాంబశివరావు, నాయకులు గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహనరావు, సయ్యద్ జబీన్, దేవరపల్లి కోటి, ఏడుకొండలు, షణ్ముఖ రెడ్డి, 6వ వార్డు నాయకులు విష్ణుమూర్తుల ద్వారక, పిచ్చేటి రాజేశ్వరరావు, విశ్వనాథ్ నాగేశ్వరరావు, పల్లారావు, విష్ణు ప్రసాద్, నీలవేణి, నారాయణ, బుల్లయ్య, గీత, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవి జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే & చార్టర్ అకౌంట్స్ డే వేడుకలు





**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** బుధవారం చార్టెడ్ అకౌంట్ డే ని పురస్కరించుకొని ప్రముఖ ఆడిటర్ పోకూరు సుబ్రహ్మణ్యం ని ఘనంగా సత్కరించడం జరిగింది. తదుపరి డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు సివిల్ సర్జన్ డాక్టర్ వణకూరు కోటేశ్వరరావు లను ఘనంగా సత్కరించడం జరిగింది. అలాగే ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ చైతన్య ని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ మాట్లాడుతూ భగవంతుడు మనకు జన్మనిస్తే మనకు పునర్జన్మ ని ఇస్తు ఆయురారోగ్యాలతో ఉండేందుకు వైద్యం అందిస్తున్న డాక్టర్లకు మనం రుణపడి ఉంటామని తెలియజేశారు. జిల్లా నాయకులు గాదే మోహన్ బాబు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి బిధన్ చంద్రరాయి జయంతి సందర్భంగా జాతీయస్థాయిలో వైద్యులను సత్కరించడం అభినందనీయమన్నారు. డాక్టర్ వణుకూరు కోటేశ్వరరావు సర్జన్ గా అందించే సేవలో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కంతేటి హరిబాబు కోశాధికారి బచ్చు ఉమా మహేశ్వరరావు వాసవి జాగృతి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ శేగు బబిత హోమియో విద్యార్థులు వెన్నెల సాయి చాతుర్య సాయి స్వర్ణ దీపిక ఫ్రేమ్ నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

# యాదవ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ..

## అక్టోబర్ 4 వ తేదీన చలో మంగళగిరి





**గుంటూరు,జూలై 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అనేక గ్రామాల్లో యాదవ కుటుంబ సభ్యుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా యాదవ మహాధర్నా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఎందరో రాజులు ఎందరో దేవుళ్ళు అంటే రాజరికం దైవత్వం గల యాదవ జాతిని అవహేళనగా మాట్లాడిన వారిపై ఎటువంటి చర్యలు చట్ట పరంగా తీసుకోకపోవడం నిరసిస్తూ ఛలో మంగళగిరి యాదవ మహా ధర్నా అక్టోబర్ 4 తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు మంగళగిరి అంబేద్కర్ సెంటర్ లో జరుగును. కావున రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది యాదవ కుటుంబ సభ్యులు పాల్గొని యాదవ మహా ధర్నా కార్యక్రమం ను జయప్రదం చేయాలని కోరుతూ గుంటూరు టౌన్ అమరావతి రోడ్ మధురానగర్ 8వ లైన్ నందు గల సూర్య అపార్ట్మెంట్లో లో ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశం శ్రీ కృష్ణ దేవరాయలు యాదవ్ ఆధ్వర్యంలో ఛలో మంగళగిరి యాదవ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుర్రా శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించినారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ యాదవ జాతిని అవహేళనగా మాట్లాడిన యాదవ కుటుంబ సభ్యుల పై దాడులు జరిగినా సహించేది లేదు. అవసరమైతే ప్రతి దాడులకు కూడా ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం సిద్ధం. యాదవ కుటుంబ సభ్యుల పై దాడి చేసిన ముద్దాయిలపై పోలీస్ స్టేషన్ లో ఏదో కేసు నమోదు చేయాలని చేసి ముద్దాయిలకు వెంటనే స్టేషన్ బెయిల్ ఇవ్వడం వలన ముద్దాయిలు వెంటనే బయటకు వచ్చి యాదవ జాతిని అవహేళనగా మాట్లాడుతూ ఇంకా ఎక్కువగా యాదవ కుటుంబ సభ్యుల పై దాడులు చేస్తున్నారు. ముద్దాయిలను రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేస్తూ యాదవ జాతి రక్షణ మరియు యాదవ జాతి ఆత్మగౌరవం కోసం జరిగే యాదవ మహా ధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది యాదవ కుటుంబ సభ్యులు పాల్గొని మన డిమాండ్ల సాధనలో మీరు భాగస్వాములు కావాలి. యాదవులంతా వేలాదిగా పాల్గొని యాదవ మహా ధర్నా ను జయప్రదం చేస్తేనే ఈ ప్రభుత్వం ను బయపెట్ట గలశీ అని యాదవ కుటుంబ సభ్యుల ను కోరుకుంటూ యాదవ జాతికి అండగా ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం అని భరోసా ఇవ్వడమే మన యాదవ సంఘం ముఖ్య లక్ష్యం. ఈ కార్యక్రమంలో స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ తెల్లమెకల సాయి యాదవ్, కోనంకి మురళీ కృష్ణ యాదవ్, తాడిబోయిన వలరాజు యాదవ్, ఆనంగి రమణయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, పూర్ణచంద్రరావు యాదవ్, రాధాకృష్ణ యాదవ్, పాశం సుభాష్ చంద్రబోస్ యాదవ్, అలా రాముడు యాదవ్ మరియు సుబ్బారావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న ఓటర్ల జాబితా ప్రకటన

- బిఎల్వోలకు ఓటర్లు సహకరించాలి
- ఖరీఫ్ సీజన్లో రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా నిల్వలు
- కలెక్టర్ హరేంధిర ప్రసాద్




**కాకినాడ,జూలై 1 (వార్తాప్రభ) :** ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ జరుగుతుందని ఇందుకు ప్రతి ఇంటికి వచ్చే బీఎల్ఓలకు ఓటర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ సూచించారు. అన్ని సేకరించిన తర్వాత ఈనెల 21వ తేదీన ఓటర్లు జాబితాను ప్రకటిస్తామని చెప్పారు. అలాగే జిల్లాలో ఖరీఫ్ సీజన్ మొదలైందని అందుకుగాను రైతులకు యూరియా కొరత లేకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఓటర్ల జాబితా ప్రక్రియ గురించి కలెక్టర్ విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 16 లక్షల 50 వేల 814మంది ఓటర్లు ఉన్నారని ఇప్పటివరకు 16 లక్షల 22 వేల 840 మందికి ఎన్యూమరేషన్ ఫారాలు అందించామన్నారు. ఓటర్ల జాబితా ప్రకటించిన తర్వాత ఓటు నమోదు కాని వాళ్ళు తిరిగి ఓటు నమోదు చేసుకునేందుకు 14 రకాల ఆధారాలు ఇవ్వాలని అప్పుడు తిరిగి ఓటర్ జాబితాలో చేర్చుతామని చెప్పారు. బిఎల్వోలు ఇంటికి మూడుసార్లు వచ్చి వివరాలు సేకరిస్తారని వారికి నమోదు నిమిత్తం ఒక కలర్ ఫోటో ఇవ్వాలని లేని పక్షంలో వారే తీసుకుంటారని అందువల్ల ఓటర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు వెబ్సైట్ ద్వారా ఓటును నమోదు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందని వినియోగించుకోవాలని కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నందు వల్ల యూరియా నిమిత్తం రైతుల ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారి కోసం మండల కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని యూరియా సమస్యలు తలెత్తితే 98499 03879 నెంబర్ ఫోన్ చేయాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రియా తదితరులు పాల్గొన్నారు.

# జంట హత్యల కేసులో కుటుంబ సభ్యులను ఓదార్చిన బీజేపీ బీఎస్పీ నాయకులు...



**కృత్తివెన్ను,జూలై 1 (వార్తాప్రభ) :** ఇటీవల మామ అల్లుళ్ళను కర్కసంగా చంపి బైక్ కు తాళ్లతో కట్టి ఏట్లో పడవేసిన సంఘటన జిల్లావ్యాప్తంగా మిస్టరీగా మారిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న బిఎస్పి, కృష్ణా జిల్లా ఇంచార్జ్ సౌడాడ బాలాజీ , బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పద్మరాజు, కృత్తివెన్ను మండల అధ్యక్షుడు యేసు రాజుతో తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇంటి పెద్దలను కోల్పోయిన ఆ కుటుంబీకులను కలిసి విషయాలు తెలుసుకుని వారిని ఓదార్చి, ధైర్యాన్ని ఇచ్చి మేము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారితో పాటు సాదే రాజు కమ్మగంటి సాగర్. ఈద కిషోర్. శెట్టి తాతయ్య. తదితరులున్నారు....

# ఘనంగా అఖిలేష్ యాదవ్ జయంతోత్సవం..

- అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం..





**విజయవాడ,జూలై 1 (వార్తాప్రభ) :** కానూరు సంఘమిత్ర వృద్ధుల ఆశ్రమంలో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సమాజ్ వాదీ పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలు అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసిన అనంతరం నాయకులు మాట్లాడుతూ నిబద్ధత కలిగిన దేశ నాయకులు అఖిలేష్ అని కొనియాడారు. దేశ ప్రజల ఆశాజ్యోతి గా నిలుస్తున్న అఖిలేష్ యాదవ్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని వాళ్ళ అభిలాష వ్యక్తం చేశారు. అనంతరం వృద్ధులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణరావు యాదవ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఆలా అనంతరామయ్య యాదవ్, రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ దగ్గని సూర్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది



**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** డాక్టర్స్ డే సందర్భంగా తారకరామా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు బచ్చు రాధాకృష్ణ, తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణీల ఆధ్వర్యంలో సాయి డెంటల్ హాస్పిటల్ డాక్టర్ లింగం నాగేంద్రనాథ్ కి సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా యార్లగడ్డ సుధారాణీ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, ప్రజలకే సేవ చేసే భాగ్యం వైద్యులకే ఉందని అన్నారు. ప్రాణాపాయంలో ఉన్న వారికి తక్షణమే అందించే వైద్యంతో వారికి పునర్జన్మ ప్రసాదించేది వైద్యులనేనన్నారు. అందుకు వైద్యో నారాయణహరి అంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెరుగుమాల బ్రహ్మయ్య పంది నాంచారయ్య, వీరమాచినేని శైలజ, చల్లా ఈశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-వి.కృప కుమార్

- వెల్లటూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్టాట్యూటరీ గ్రామసభ







**జి.కొండూరు(వెల్లటూరు),జూలై 1 (వార్తాప్రభ) :** సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ ఎంపీడీవో వి.కృప కుమార్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలపరిధిలోని వెల్లటూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఐ రామచంద్రరావు ఆధ్వర్యంలో బుధవారం స్టాట్యూటరీ గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు అధ్యక్షత వహించిన డిప్యూటీ ఎంపీడీవో కృప కుమార్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి తీర్మానాలు మరియు సంక్షేమ కార్యక్రమాల గురించి గ్రామస్తులకు వివరించారు. ముఖ్యంగా గ్రామంలో రాబోయే వర్షాకాల సీజన్లో అంటువ్యాధులు ప్రబలకుండా త్రాగునీటి పైప్లైన్ల రిపేర్లు, కుళాయి రిపేర్లు మరియు పక్కా, కచ్చా డ్రైన్లలో సిల్ట్ తొలగించు పనులకు ఆమోదం తెలిపారు.పంచాయతీరాజ్ వ్యవస్థలో వస్తున్న పలు విప్లవాత్మక మార్పులను ఆన్లైన్ సేవలు, స్వర్ణ పంచాయతీ పోర్టల్ కు సంబంధించి పలు విషయాలను తెలియజేశారు.పలు రకాల పర్యవేక్షణ కమిటీలతో గ్రామ పరిపాలన నిర్వహించాల్సిందిగా సూచించారు.ఈ గ్రామ సభకు గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయే వర్షాకాల సీజన్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు - డీ ఎల్ పి వొ రాఘవన్

● కట్టుబడిపాలెంలో ఎంపీడివో బి. వి రామకృష్ణ నాయక్ అధ్యక్షతన స్టాట్యూటరీ గ్రామ సభ








**జి.కొండూరు(కట్టుబడిపాలెం),జూలై 1 (వార్తాప్రభ) :** రాబోయే వర్షాకాల సీజన్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్ వెల్లడించారు.ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండల పరిధిలోని కట్టుబడి పాలెం గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి,ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ అధ్యక్షతన బుధవారం స్టాట్యూటరీ గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభ కు డీ ఎల్ పి వొ రాఘవన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలు, తీర్మానాలు మరియు సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి వివరాలు గ్రామస్తులకు తెలియజేశారు.అలాగే గ్రామస్తులు పలు సూచనలు,సలహాలను స్వీకరించారు. గ్రామ సభలో ముఖ్యంగా త్రాగునీటి పైప్లైన్ల రిపేరు కుళాయి రిపేర్లు, పక్కా మరియు కచ్చా డ్రైన్లలో సిల్క్ తొలగించు పనులకు అలాగే గ్రామంలో రెండు రోడ్లను సిసి రోడ్లుగా అభివృద్ధి పరుచుట కు, గ్రామ రైతుల సూచనల మేరకు పొలాలకు వెళ్ళు డొంక రోడ్లలో జంగిల్ క్లియరెన్స్ చేయించు పనులను ఆమోదించి తీర్మానం చేశారు.గ్రామ పరిపాలన గ్రామ ప్రజలకు మరింత చేరువుగా తీసుకొని పోవుటకు గ్రామ ప్రజలందరికీ వాట్సాప్ గ్రూపులో క్రియేట్ చేసి ప్రతి పనికి సంబంధించిన వివరాలు ఆ గ్రూపుల్లో షేర్ చేయాల్సిందిగా డివిజనల్ పంచాయతీ అధికారి సూచించారు. ఎంపీడీవో రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థలో వస్తున్న పలు విప్లవాత్మక మార్పుల గురించి గ్రామస్తులకు వివరించారు.ఆన్లైన్ సేవలు,స్వర్ణ పంచాయతీ పోర్టల్, సంక్షేమ పథకాల అమలు తదితర విషయాలపై గ్రామస్తులకు వివరించారు.అలాగే పర్యవేక్షణ కమిటీలతో గ్రామ పరిపాలన నిర్వహించాల్సిందిగా సూచనలు చేశారు.ఈ గ్రామ సభకు గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు,గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి (గ్రామ పంచాయితీ కార్యదర్శి) ఐ.రామచంద్ర రావు,గ్రామ సచివాలయం సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించే వరకు వైసిపి బాధితులకు అండగా నిలుస్తుంది

● మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ● ఈదుమూడి అమానుష ఘటన ను మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి దృష్టి కి తీసుకెళ్లిన రాష్ట్ర బీసీ నాయకులు బొట్లా రామారావు మరియు యనమల నాగార్జున యాదవ్





**తాడేపల్లి,జూలై 1 (వార్తాప్రభ) :** యాదవ గొర్రెల కాపరులు వడ్లమూడి మధు, యల్లావుల అనిల్ లను కులం పేరు ఎత్తి బూతులు తిట్టి దూషణలు చేయడం, యాదవ మహిళలను ఉద్దేశించి అసభ్య పదజాలంతో అవమానించడం, యాదవ యువకుల పై ఇనుప గడ్డ పలుగుతో ప్రాణాంతక దాడికి పాల్పడడం, ప్రాణహాని బెదిరింపులకు పాల్పడడం మరియు పోలీసుల ఏకపక్ష వైఖరి గురించి బీసీ నాయకులు బొట్లా రామారావు యాదవ్ , యనమల నాగార్జున యాదవ్ లు మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ దృష్టి కి తీసుకెళ్లారు. నిందితుల చర్యల వీడియో ను పరిశీలించినారు. వడ్లమూడి మధు మరియు అనిల్ మరికొంత మంది గొర్రెల కాపరులు కలిసి ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, ఈదుమూడి గ్రామ పరిసర ప్రాంతాలకు గొర్రెలను మేపుటకు వెళ్లారు .అదే రోజు ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో మేము గొర్రెలను మేపుకుంటుండగా, ఈదుమూడి గ్రామానికి చెందిన ఓసి (కమ్మ) సామాజిక వర్గానికి చెందిన ఉప్పల సుబ్బారావు, ఉప్పల వెంకటేశ్వర్లు, కావూరి నాగార్జున మరియు మరికొంత మంది వ్యక్తులు వచ్చి, "అరే గొర్రెలు కాసుకునే నా కొడకల్లారా, మా ఊరికి ఎందుకు వచ్చారు రా" అంటూ కులం పేరుతో అవమానకరంగా, అత్యంత అసభ్యకరంగా మరియు బూతు పదజాలంతో వారిని దూషించారనీ వారు జగన్ కు వివరించారు.వారు భయపడుతూ, "బాబాయ్ మేము ఏ తప్పూ చేయలేదు. మమ్మల్ని ఎందుకు కులం పేరుతో తిడుతున్నారు?" అని అడగగా, వారు మరింత ఆగ్రహంతో వారి కుటుంబ మహిళలను సైతం అసభ్య పదజాలంతో దూషించారు. అంతేకాకుండా వారిని తీవ్రంగా కొట్టడంతో పాటు చంపుతామని బెదిరించారు. "సాయంత్రం వచ్చి మీ సంగతి చూస్తాం" అంటూ ప్రాణహాని కలిగించే విధంగా బెదిరించి అక్కడి నుండి వెళ్లిపోయారనీ తెలిపారు.. తరువాత అదే రోజు రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో వారు జరిగిన అన్యాయం గురించి గ్రామ పెద్దలతో మాట్లాడుటకు ఈదుమూడి గ్రామానికి వెళ్తుండగా, గ్రామ సెంటర్ లోని తెలుగు దేశం గ్రామ కార్యాలయం వద్ద మాటు వేసి ఉన్న ఉప్పల వెంకటేశ్వర్లు, ఉప్పల సుబ్బారావు, కావూరి నాగార్జున, బాచిన రంగారావు, బాలిన సురేష్, కుర్రా వీరాంజనేయులు, భీమినేని బ్రహ్మయ్య, సురేష్ మరికొందరు వ్యక్తులు వారిని అడ్డగించి బహిరంగంగా మళ్ళీ కొట్టి చొక్కాలు చించారన్నారు. నిందితులు వారిని ఉద్దేశించి, "మా గ్రామంలోకే వస్తారా "గొల్ల" నా కొడకల్లారా, మిమ్మల్ని చంపేస్తే అడిగే నాథుడే లేడు" అంటూ పదేపదే కులం పేరుతో అవమానిస్తూ దూషించారు. అంతటితో ఆగకుండా వడ్లమూడి మధును నేలపై పడవేసి చేతులతో, కాళ్లతో విచక్షణారహితంగా కొట్టారు. వారితో పాటు వచ్చిన ఉన్న ఇతర గొర్రెల కాపరులను కూడా వెంటపడి తరిమి కొట్టారు. ఈ దాడి పూర్తిగా ఉద్దేశపూర్వకంగా, గుంపుగా, ప్రాణహాని కలిగించే విధంగా జరిగిందనీ మాజీ ముఖ్యమంత్రి కి వివరించారు. దాడి అనంతరం నిందితులు "మిమ్మల్ని చంపేస్తాం", "మీ కులం పేరుతో వందసార్లు తిడతాం", "ఏం చేసుకుంటారో చేసుకోండి" అంటూ వారిని భయభ్రాంతులకు గురిచేశారు. అంతేకాకుండా మీసాలు మెలేస్తూ, తొడలు కొడుతూ, "కింద మేమే, పైన మేమే, మీరేం పీకుతారురా" అంటూ మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా అవమానించారనీ జగన్ కు తెలిపారు. ఈ సంఘటనపై వారు నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పూర్తి వివరాలను పరిగణనలోకి తీసుకోకుండా, కేవలం కొంతమంది నిందితులపై మాత్రమే క్రైమ్ నెం.57/2026 కింద బి.ఎన్.ఎస్. సెక్షన్లు 118(1), 115(2), 351(2) రీడ్ విత్ 3(5) ప్రకారం కేసు నమోదు చేశారు. సంఘటనలో పాల్గొన్న ఇతర నిందితులను చేర్చకపోవడం, కులం పేరుతో జరిగిన అవమానకర ప్రవర్తన, మహిళలపై అసభ్య దూషణలు, ప్రాణహాని బెదిరింపులు మరియు దాడి యొక్క తీవ్రతను పూర్తిగా పరిగణనలోకి తీసుకోకపోవడం వలన వారికీ న్యాయం జరగలేదనే భావన కలుగుతోందని మాజీ సి.ఎం.కు తెలిపారు నిందితులు కులం పేరుతో బహిరంగంగా అవమానించడం, మహిళలను అసభ్య పదజాలంతో దూషించడం, గుంపుగా దాడి చేయడం, ఇనుప గడ్డపలుగుతో గాయపరచడం మరియు ప్రాణహాని బెదిరింపులకు పాల్పడడం వలన యాదవులంతా తీవ్ర మానసిక వేదనకు గురయ్యారన్నారు. వారి కుటుంబ సభ్యులకు నిందితుల నుండి ప్రాణహాని ఉందని బొట్లా రామారావు మాజీ ముఖ్యమంత్రి కి వివరించారు. అంతట జగన్ ఈ సంఘటన పై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నిందితులు ను శిక్షించే వరకు వైఎస్సార్ సీపీ బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ఏపీఇ ఏ పి సెట్ శ్రీ సిద్ధార్థ విద్యార్థుల విజయభేరి

## -శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ మేడ మోహనరావు





**విస్సన్నపేట,జూలై 1 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాల నుండి ఏపీ ఈ ఏపీ సెట్ పరీక్షలకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులు అత్యధిక శాతం ర్యాంకులు సాధించారని శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థల కరస్పాండెంట్ మేడ మోహన రావు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఎండి అబ్దుల్ రహీం 66.09 మార్కులు (79 77 ర్యాంక్ ), పున్నం శ్వేత ఉమ 64.42 మార్కులు (88 66 ), ఆలపాటి పూజిత 57.87 (149 74 ), కావిటి లోహిత 57.20 (158 16 ), బెల్లంకొండ భవ్య 57.28 (159 66 ), తాళ్ల జాస్మిన్ సుహాని( బైపిసి ) 59.52 మార్కులు(125 52 ) ర్యాంకులు సాధించినట్టు తెలియజేశారు. క్రమశిక్షణ, ఉత్తమ బోధన లక్ష్యాలుగా శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థలు అంచలంచెలుగా శాకోప శాఖలుగా నెలవంక చంద్రుని వలె దినదిన ప్రవర్తమానం చెందుతూ 40 సంవత్సరాల మైలురాయిని దాటనున్నట్లు సంస్థ అధినేత మేడా మోహన రావు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తమ ఆశీస్సులు అందిస్తూ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# 4నుంచి బేడీ ఆంజనేయస్వామి దేవస్థానం వార్షికోత్సవాలు....



**గుడ్లవల్లేరు,జూలై 1 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ బేడీ ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవాలను ఈ నెల 4, 5వ తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఈ వార్షికోత్సవాలను రెండో విడతగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బాపిరెడ్డి, భాస్కరమ్మ తెలిపారు. అధిక మాసం కావటంతో ఈ ఏడాది తొలి విడతగా ఈ వార్షికోత్సవాలు నిర్వహించనున్నామన్నారు.

# చల్లపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.



**చల్లపల్లి/అవనిగడ్డ,జూలై 1 (వార్తాప్రభ) :** జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా చల్లపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.కేంద్ర ప్రభుత్వంలో సహకార మంత్రిత్వ శాఖ ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గత నెల 29 నుండి ఈనెల ఆరో తేదీ వరకు జాతీయ స్థాయిలో సహకార వారోత్సవాలు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో చల్లపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో సొసైటీ ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా సహకార కె.చంద్రశేఖర్ రెడ్డి , మచిలీపట్నం విభాగ సహకార అధికారి వి.వి.ఫణికుమార్ , ఎఎంసి చైర్మన్ తోట కనుక దుర్గలు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. మచిలీపట్నం కు చెందిన ప్రముఖ న్యూరాలజిస్ట్ బి.ఆర్.కిరణ్ , నేత్ర వైద్య నిపుణులు బి.శిరీష , చర్మ వైద్య నిపుణులు పుత్సల శ్రావ్య కృష్ణ ,చల్లపల్లికి చెందిన ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్ అశ్విని కుమార్ లు రోగులకు వైద్య సహాయం అందించారు. ఈ సందర్భంగా చల్లపల్లి పిఎసిఎస్ తరుపున రూ 29,500/- విలువైన మందులు ,రూ 13,200/- లు విలువైన కళ్లజోళ్లు పంపిణీ చేశారు.పిఎసిఎస్ చైర్ పర్సన్ బొందలపాటి వీరబాబు ,సిఈఓ తోట కృష్ణా రావు, కమిటీ ప్రతినిధులు, సిబ్బంది శిబిరాన్ని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి కె.చంద్రశేఖర రెడ్డి , మచిలీపట్నం విభాగ సహకార అధికారి వి.వి ఫణి కుమార్ లు చల్లపల్లి పిఎసిఎస్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు చల్లపల్లి శాఖ మేనేజర్ వై.నాగరాజకుమారి ,సూపర్ వైజర్ వినయ్ కుమార్,ఎపి సహకార సంఘాల యూనియన్ విజయవాడ జోనల్ అధికారి బోజరంగరాజు , మాజీ పిఎసిస్ అధ్యక్షులు మద్దిపట్ల జగన్మోహన రావు లతో పాటు చల్లపల్లి కెడిసిసి బ్యాంకు పరిధిలోని పిఎసిఎస్ ల సిఇఓలు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ చేసిన కూటమి నాయకులు



**కంకిపాడు,జూలై 1 (వార్తాప్రభ) :** మండలంలోని పలు గ్రామాలలో పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు బోడే ప్రసాద్ ఆదేశాల మేరకు ఉదయం నుంచి కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన కంకిపాడులో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు, యూనిట్ ఇన్చార్జిలు కాకుమాను రమేష్, వీరంకి శ్యాము, గ్రామ టిడిపి నాయకులు, పంచాయతీ సిబ్బంది ఉదయం నుంచి వృద్ధులు, వికలాంగులు,వితంతువులకు పెన్షన్ అందజేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# పరామర్శించిన వైసీపీ పెద్దలు



**విస్సన్నపేట,జూలై 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పద్మశాలి రాష్ట్ర ఉద్యోగ సంఘ అధ్యక్షులు పెండెం రామకృష్ణ, వైసీపీ సీనియర్ నాయకులు పెండెం సత్యనారాయణల మాతృమూర్తి తిరుపతమ్మ ఇటీవల శివ ఐక్యం చెందడంతో వైసీపీ పెద్దలు వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామిదాస్, మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, ఎంపీపీ గద్దల మల్లయ్య, జిల్లా లేఖల సెల్ కార్యదర్శి, శిరసాని ప్రకాష్, లాలయ్య దస్తగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు,మాజీ వార్డ్ మెంబర్లు పిల్లి రాజేష్, లకుం పవన్, నాంచారయ్య, వెంకటా బ్రదర్స్ బాజీ ఆలీ రామవరపు శ్రీను విక్రం తదితరులు పరామర్శించారు.

# ఎత్తిపోతల పథకం పూడికతీత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు,జూలై 1 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు ఎత్తిపోతల పథకం గత వరద ముంపు గురైనప్పుడు ఇసుక మేట వేయడంతో దానిని కూలీలు పెట్టి తొలగిస్తున్నారు. దానిని పరిశీలించుటకు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య బుధవారం పరిశీలించినారు. అధికారులతో మాట్లాడి పూడికతీత పనులను వేగవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసి చైర్మన్ వేగినేటి గోపాలకృష్ణమూర్తి ఎత్తిపోతల చైర్మన్ నూతలపాటి కృష్ణ, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, మాజీ ఎంపిటిసి కాకాని బ్రహ్మం, దేశం నాయకులు లగడపాటి ప్రవీణ్, మాదినేని వెంకట్రావు, మాదినేని శివ తదితరులు పాల్గొన్నారు...

# పేదల డాక్టర్ నడిమింటి బాలు సేవలు అభినందనీయం

● అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఘనంగా సన్మానించిన మిత్రులు





**హనుమాన్ జంక్షన్,జూలై 1 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లో పేద ప్రజలకు తన అమూల్యమైన సేవలందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న డాక్టర్ నడిమింటి బలరామ కృష్ణ ( బాలు ) ను అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం అభిమానులు మిత్రులు ఘనంగా సన్మానించారు. హనుమాన్ జంక్షన్ గుడివాడ రోడ్ లో ధనలక్ష్మి నర్సింగ్ హోమ్ పెట్టిన అనతికాలంలోనే సేవకు ప్రతిరూపం గా నిలిచారు. ఆయన పెట్టింది కార్పోరేట్ హాస్పటల్ కాదు.15 మంది స్టాఫ్ తో 10 బెడ్స్ తో 24 గంటలు పేద ప్రజల కోసమే పనిచేస్తున్నారు. సేవలందిస్తున్నారు

**అందుకే పేద ప్రజల హృదయాలలో డాక్టర్..** బాలుగా సుస్థిరమైన స్థానం సంపాదించుకున్నారు. అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా మిత్రులు,అభిమానులు డాక్టర్ బాలు దంపతులకు బోక్ లు అందించి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్, లయన్ తాడి రంగారావు మాట్లాడుతూ ప్రాణాపాయం లో ఉన్నవారికి డాక్టర్లు పునర్జన్మ ఇస్తారని డాక్టర్ బాలు ఆత్మీయ పలకరింపు సగం జబ్బును నయం చేస్తుందని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో క్షణాల వ్యవధిలో తీసుకునే నిర్ణయాలతో ఎన్నో జీవితాలను డాక్టర్ బాలు కాపాడారని ప్రశంసించారు.. ఆప్యాయతతో కూడిన వైద్య సేవలు అందిస్తూ పేద ప్రజల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న డాక్టర్ బాలు ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మేడేపూడి రాజా, బోయపాటి ప్రసాద్, చిలకపాటి రత్నభూషణ రావు, కొల్లి బుజ్జి,వేగిరెడ్డి నాని,వేగిరెడ్డి సాయి, వేగిరెడ్డి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ....



**గుడ్లవల్లేరు,జూలై 1 (వార్తాప్రభ) :** మండలంలోని కూచికాయలపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిల్స్,రబ్బర్లు, షార్పనర్స్ బుధవారం పంపిణీ చేశారు. అంగన్వాడీ పిల్లలకు టాయ్స్, చాక్లెట్లు, బిస్కెట్స్ ఫ్రూట్స్ పంపిణీ చేశారు. రామనపూడి క్వాలిటీ ఫీడ్స్ అధినేతలు కోగంటి గోపాలకష్ణ, కోగంటి ఆంజనేయులు మనవళ్లు నిర్వాన్ గణేష్, రాజాధవన్ చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు, హెచ్ఎమ్ హరి శ్రీనివాస్, ఉపాధ్యాయుడు వీరాంజనేయులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఐదవ సంవత్సరం కూడా మానవతా సభ్యత్వాలు 1000 పూర్తిచేసిన ఒకే ఒక్కడు మారుబోయిన



**హనుమాన్ జంక్షన్,జూలై 1 (వార్తాప్రభ) :** ఉమ్మడి పశ్చిమగోదావరి ఉమ్మడి కృష్ణాజిల్లాల సెంట్రల్ కమిటీ చైర్మన్ మరియు మానవత విద్యానిధి చైర్మన్, గుంటూరు జిల్లా మానవతా ఇంచార్జ్ రాష్ట్ర కన్వీనర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు ఒక్కరే జూన్ 30 కి వరుసగా 5వ సంవత్సరం 1000 సభ్యత్వాలను పూర్తి చేశారు.జూన్ నెలలోనే 1000 సభ్యత్వాలు పూర్తిచేసిన కోటేశ్వరరావు ని మానవత వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, కడప జిల్లా సెంట్రల్ కమిటీ చైర్మన్ రామానుజుల రెడ్డి, కృష్ణాజిల్లా అధ్యక్షుడు కొండ్రెడ్డి వెంకట సత్యనారాయణ,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఖండేపు వెంకట సూర్యనారాయణ అభినందించారు. ఇప్పటివరకు హనుమాన్ జంక్షన్ సభ్యత్వాలు 1600 పూర్తి అయినట్లు జూలై నెల ఆఖరికి 2000 సభ్యత్వాలు పూర్తి చేయనున్నట్లు చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా హనుమాన్ జంక్షన్ మానవతా సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# రిజిస్ట్రేషన్ సేవలు ప్రైవేటికరణ విరమించాలని లేఖర్ల నిరసన..




**అమలాపురం,జూలై 1 (వార్తాప్రభ) :** రిజిస్ట్రేషన్ సేవలు ప్రైవేటి కరణ విరమించాలని అమలాపురం దస్తావేజు లేఖర్లు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక నల్లవంతెన వద్ద గల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద అమలాపురం దస్తావేజు లేఖర్లు రాష్ట్ర సంఘము పిలుపు మేరకు దస్తావేజు లేఖర్లు నల్ల బ్యాడ్జ్ లు ధరించి లైసెన్సులు పునరుద్ధించాలని, రిజిస్ట్రేషన్ సేవలు ప్రైవేటి కరణ విరమించుకోవాలంటూ నినాదాలు చేశారు. లేని పక్షంలో ఈ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని లేఖర్లు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో అమలాపురం దస్తావేజు లేఖర్ల ప్రెసిడెంట్ జున్నూరి సురేష్, గౌరవ అధ్యక్షులు గుంటు ఫణి ప్రసాద్, సెక్రటరీ పెద్దిరెడ్డి దుర్గేష్, ఉపాధ్యక్షులు సుబ్బు, కన్వీనర్ మట్టపర్తి రాము, సంఘ సభ్యులు పందిరి హరి, బోగిరాజు, బుట్టే , పృథ్వీ శ్రీను, సుబ్బయ్య, రాజా, చిన్ని, మహేష్, కరుణ, సహాయకులు, టైపిస్ట్తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# నేడు తహసీల్దారు కార్యాలయంలో ఎస్ఐఆర్ మెగా డ్రైవ్

**ఓటర్లు సద్వినియోగించుకోండి.. సంగం తహశీల్దారు సారంగపాణి**



**సంగం జూలై 01 (వార్తాప్రభ ప్రతినిధి)** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా సంగం తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ప్రత్యేక మెగా డ్రైవ్ నిర్వహించనున్నట్లు తహశీల్దారు సారంగపాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సంగం గ్రామ పరిధిలోని 12 పోలింగ్ కేంద్రాలకు చెందిన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఎల్‌వోలు ఇప్పటికే అందజేసిన ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారమ్‌లతో పాటు ఆధార్ కార్డు ఓటరు గుర్తింపు కార్డు ఈపీఐసీ పాస్‌పోర్ట్ సైజు ఫోటో తీసుకుని తహసీల్దార్ కార్యాలయానికి రావాలని తెలిపారు.అక్కడ ఫారమ్‌లను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకునేందుకు అధికారులు బీఎల్‌వోలు సహకారం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామి కావడం అవసరమని ఈ ఒక్కరోజు నిర్వహిస్తున్న ప్రత్యేక మెగా డ్రైవ్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించుకుని తమ వివరాలను సరిచూసుకుని ఫారమ్‌లను సమర్పించాలని అధికారులు కోరారు.

# సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం..



**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మాజీ కార్పొరేటర్లు యేదుపాటి రామయ్య, ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) అన్నారు. ఎం ఎల్ ఏ సుజన చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మాజీ కార్పొరేటర్లు, కూటమి నేతలతో కలిసి భవానీపురం ఎన్డీయే కార్యాలయంలో వినతులు స్వీకరించారు.. ప్రజలు తమ వినతులను రేషన్ కార్డులు, పింఛన్లు, తాగునీరు, ఇళ్లస్థలాలు, వైద్య సహాయం వంటి తదితర సమస్యలపై దరఖాస్తు రూపంలో అందజేశారు..ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు ఎం ఎల్ ఏ సుజన చౌదరి ఆధ్వర్యంలో నిరంతరం ఎన్డీయే కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి వినతులను స్వీకరిస్తున్నామని మాజీ కార్పొరేటర్లు యేదుపాటి రామయ్య, ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి ) మహ్మద్ అబ్దుల్ ఖాదర్ తెలిపారు.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ లను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. కూటమి నేతలు ఈగల సాంబశివరావు, బాదర్ల శివ, బెవర శ్రీనివాసరావు, టీడీపీ మహిళా నాయకురాలు బంకా నాగమణి, సుజన మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

**గురజాడ గోపాలకృష్ణ శర్మ కు నివాళి అర్పించిన పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్..కూటమి నేతలు...**



**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భవానిపురం, సాయిబాబా గుడి ఆలయ పూజారి గురజాడ గోపాలకృష్ణ శర్మ పార్థివదేహానికి పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.. భవాని పురం,సౌత్ కరకట్ట సాయిబాబా గుడి ఆలయ పూజారి గురజాడ గోపాలకృష్ణ శర్మ మంగళవారం షిర్డీ లో దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు..విషయం తెలుసుకున్న పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి వెళ్లి గోపాలకృష్ణ శర్మకు నివాళులర్పించారు.. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ నివాళులు అర్పించారు..కూటమి నేతలు అబ్దుల్ ఖాదర్, దాడి అప్పారావు, బాదర్ల శివ తదితరులు ఉన్నారు..

# ఘనంగా జర్నలిస్ట్ నేత ఉప్పరి రమేష్ సాగర్ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి,జూలై 1 (వార్తాప్రభ):**తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హెచ్-143 శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రమేష్ సాగర్‌ను శాలువాలు,పూల బొకేలతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మీడియా మిత్రులు ఆయనకు దీర్ఘాయుష్షు,ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. రమేష్ సాగర్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లిలోని మీడియా మిత్రులందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి హాకీ క్రీడాకారులను అభినందించిన మంత్రి ఆనం

**అనుముసముద్రంపేట జూలై 01 (వార్తాప్రభ)** ఏ ఎస్ పేట మండలంలోని శ్రీకొలను గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాల విద్యార్థుల సాదర ఆహ్వానం మేరకు ఆయన పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు.?ఈ సందర్భంగా పాఠశాల నుండి జాతీయ స్థాయిలో హాకీ క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంత్రి ఆనం ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయికి ఎదిగి పాఠశాలకు మరియు ప్రాంతానికి మంచి పేరు తెచ్చిన క్రీడాకారులు కే.చెంచులక్ష్మి 17 సంవత్సరాల లోపు జాతీయ ఎస్జీఎఫ్ హాకీ 14 సంవత్సరాల లోపు జాతీయ హాకీ పోటీలలో కుమారి ఏ రిషిత జి నవ్యశ్రీ జాతీయ 14 సంవత్సరాలలోపు జాతీయ హాకీ జాతీయ స్కూల్ గేమ్స్ అండర్ 17 హాకీ పోటీలలో ఎం కీర్తన వ్యాయామ ఉపాధ్యాయులు థామస్ పీటర్ తో పాటు ప్రతిభను ప్రోత్సహించిన ఇతర ఉపాధ్యాయులను మంత్రి ఆనం కొనియాడారు.?క్రీడా ప్రాంగణం అభివృద్ధికి సంబంధిత అధికారులను ప్రతిపాదనలతో హాజరు కావాలని ఆదేశించారు.?విద్యార్థులకు మరింత మెరుగైన క్రీడా వసతులు కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలోని క్రీడా ప్రాంగణాన్ని (ప్లే గ్రౌండ్)



మరింత అభివృద్ధి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.?గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహిస్తే వారు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అద్భుతాలు సృష్టిస్తారు.శ్రీకొలను ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని మరింత ఆధునికీకరించి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి త్వరలో విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామన్నారు.?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పంచాయతీ రాజ్ మండల పరిషత్ అధికారులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# శ్రీకొలను గిరిజన కాలనీలో స్వయంగా పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి ఆనం



**అనుమసముద్రంపేట జూలై 01 (వార్తాప్రభ)** శ్రీకొలను ఏ ఎస్ పేట మండలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా లబ్ధిదారులకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి బుధవారం ఆత్మకూరు నియోజకవర్గంలోని ఏఎస్ పేట మండలం శ్రీకొలను గ్రామగిరిజన కాలనీలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు.అనంతరం నిర్వహించిన సభలో వృద్ధులు వికలాంగులు వితంతువులు మరియు ఇతర పింఛన్ లబ్ధిదారులతో పాటు బ్రాహ్మణ లబ్ధిదారులతో మంత్రి ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్లు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే అందించే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా శ్రీకొలను గ్రామపంచాయతీ పరిధిలో 305 మంది లబ్ధిదారులకు రూ.12.86 లక్షల పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.అలాగే ఆత్మకూరు నియోజకవర్గంలో 36,354 మంది లబ్ధిదారులకు రూ.16.22 కోట్లకు పైగా నెల్లూరు జిల్లాలో 2,87,345 మంది లబ్ధిదారులకు రూ.127.23 కోట్లకు పైగా పింఛన్ మొత్తాన్ని ప్రభుత్వం అందజేస్తోందని వివరించారు.ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది ఆర్థిక సహకారం కోసం అభ్యర్థించిన ఏ ఎస్ పేట మండలానికి చెందిన మూడు కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్, చెక్కులను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఆత్మకూరు నియోజక వర్గ పరిధిలో గడిచిన 2 ఏళ్ల ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో 876 కుటుంబాలకు 8 కోట్ల 19 లక్షల 76 వేల 563 రూపాయల ప్రభుత్వ సహాయాన్ని అందించామని మంత్రి ఆనం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు మండల ఉపాధ్యక్షుడు పులిమి సుధాకర్ రెడ్డి సీనియర్ నేతలు నంది వివేకానంద రెడ్డి కాటంరెడ్డి రవీంద్రారెడ్డి కాటంరెడ్డి నరసింహారెడ్డి బిజెపి నాయకులు కల్లూరు చెంచులు రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజు వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు





**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిట్టినగర్లో వేంచేసివున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ గరుడాచల వెంకటేశ్వర స్వామి వారి 15వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు స్వామి వారికి విశేషంగా ఉదయం విశ్వక్సేనపూజ,పుణ్యాహవాచన నిత్య హోమం బలిహరణ, సకల దుష్ట నివారణ శిష్ట పరిపాలన దృష్టి దోష నర దోష గ్రహదోష నివారణ శాంతి కొరకై లోకకల్యాణార్థం లక్ష్మీ సుదర్శన హోమం విశేషంగా నిర్వహించారు. అనంతరం సుమారు 250 మంది స్త్రీ మూర్తులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహింపబడింది సాయంత్రం ఏడున్నర గంటల నుండి స్వామివారి కళ్యాణమహోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగినది. ఈ కార్యక్రమానికి నగర ప్రముఖులు విశేషంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు 350 మంది దంపతులచే కళ్యాణ మహోత్సవం నిర్వహింపబడినది. ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, మజ్జి శ్రీనివాసరావు, పోతిన బేసికంటేశ్వరుడు, కామందుల నరసింహారావు, పిళ్లా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడిగా సామినేని సైదేశ్వరరావు ఏకగ్రీవంగా ఎంపిక...



**పెనుగంచిప్రోలు, జు లై 1( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లోని, గుమ్మడిదూరు గ్రామం లో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా గుమ్మడిదూరు తెలుగు యువత అధ్యక్షులు సామినేని సైదేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సామినేని సైదేశ్వరరావు మాట్లాడుతూ సంఘ సభ్యులు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. పాడి రైతుల సంక్షేమం, పాల ఉత్పత్తి పెంపు, సభ్యులకు సకాలంలో చెల్లింపులు చేయడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తాను. సంఘాన్ని లాభాల బాటలో నడిపించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం. సభ్యుల సహకారంతో గుమ్మడిదూరు పాల సంఘాన్ని జిల్లాలో ఆదర్శంగా తీర్చిదిద్దుతాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలంపల్లి డ్యాం చైర్మన్ పొన్నం బాలాజీ, గ్రామ టీ డీ పి పార్టీ అధ్యక్షులు కంచెటి రాంబాబు, మాజీ ఎంపీటీసీ పొందూరు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు యార్లగడ్డ విశ్వనాథం, సామినేని నరసింహారావు,సామినేని రాంబాబు,మండేపుడి రామ్మోహన్రావు, ఇంటూరు జవహర్ లాల్, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు సుర వెంకట నరసయ్య, పొందూరు గోపి, కంచేటి రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.కొత్త పాలకవర్గం రాకతో పాడి రైతుల్లో నూతన ఉత్సాహం కనిపించింది.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారుల కు పంపిణీ చేసిన టీ.డీ.పీ. నేత చింతల



**పెనుగంచిప్రోలు, జు లై 1( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలోని ఒకటో వార్డులో 8 వార్డు లో జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ మొహమ్మద్ ఆజాద్, కార్యదర్శి శేషగిరిరావు1 వ అంగన్వాడీ కేంద్రం టీచర్ దామాల వాణి తదితరులు పాల్గొన్నారు..

## నూతన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట జులై 1 (వార్తప్రభ)** జగ్గయ్యపేట మండలం, మల్కాపురం గ్రామంలోని గంగమ్మతల్లి ఆలయానికి సంబంధించిన నూతన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి జగ్గయ్యపేట శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గంగమ్మతల్లి ఆలయానికి అనుబంధంగా నిర్మించనున్న ఈ ఫంక్షన్ హాల్ గ్రామ ప్రజలకు శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు, సమావేశాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రాఫి మంత్రి వర్యులు కందుల దుర్గేష్ ని మర్యాదపూర్వంగ కలిసి శాలువాతో సత్కరించిన జనసేన నాయకుడు పెనుగంచిప్రోలు మండల ప్రధాన కార్యదర్శి దుడ్ల వినయ్ **- వార్తా ప్రభ, పెనుగంచిప్రోలు**

# మాజీ జెడ్పీటీసీ గంగపట్నం చంద్రశేఖరయ్య కన్నుమూత



**సంగం జూలై 01(వార్తాప్రభ ప్రతినిధి)** మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పడమటిపాలెం సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు గంగపట్నం చంద్రశేఖరయ్య అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. చంద్రశేఖరయ్య ప్రజాప్రతినిధిగా సాగునీటి సంఘం అధ్యక్షుడిగా రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రత్యేక గుర్తింపు పొందారు.ఆయన మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు రైతు నాయకులు అభిమానులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన



**సంగం జూలై 01(వార్తాప్రభ ప్రతినిధి)** సంగం జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యర్థాల నిర్వహణ పరిశుభ్రతపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుజ్జయ్య 'వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్' కార్యక్రమం కోఆర్డినేటర్ సుధీర్ విద్యార్థులకు తడి పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం పర్యావరణ పరిరక్షణలో వాటి ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు ఐటీసీ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో స్వచ్ఛత వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జూలై 31 వరకు ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయని ఇందులో భాగంగా జూలై 15న పాఠశాలలో ప్రత్యేక క్యాంపు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆ క్యాంపునకు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ఇళ్లలోని తడి చెత్త పొడి చెత్త పాత లోహ వస్తువులు తదితర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి తీసుకురావాలని కోరారు. సేకరించిన వ్యర్థాల విలువకు సమానంగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఐటీసీ సంస్థ స్టేషనరీ సామగ్రి లేదా నగదు అందజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యర్థాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రయోజనం పొందే అవకాశం ఉందని ప్రధానోపాధ్యాయుడు బుజ్జయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రేషన్ డోర్ డెలివరీ పై శ్రద్ధ వహించాలి

**మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు**

**ఇబ్రహీంపట్నం మండల విజిలెన్స్ కమిటీ ఏర్పాటు**



**ఇబ్రహీంపట్నం, జూలై 01(వార్తా ప్రభ ప్రతినిధి):**65 సంవత్సరాలు దాటిన లబ్ధిదారులకు రేషన్ డీలర్ డెలివరీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి శా ఆదేశాలతోపౌరసరఫరాల సంబంధిత విషయాలలో అవినీతి నిర్మూలనకు మండల స్థాయి విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేశారు. ఇబ్రహీంపట్నం తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఇంచార్జ్ తహశీల్దార్ రాజేశ్వరి అధ్యక్షతన విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కమిటీలు తాసిల్దార్ వెంకటేశ్వర్లు కన్వీనర్ గా , మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, ఎంపీపీ పాలడుగు జోష్న, జడ్పిటిసి గరికపాటి శ్రీదేవి, ఎండిఓ శకుంతల, పౌరసరఫలాలు శాఖ డీటీ రామకృష్ణ, ఎస్సై రాజు, తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టు భాష, సిఐటియు మహేష్, ను కమిటీలో సభ్యులుగా నియమించారు.

## కాచవరం పాఠశాలలో డాక్టర్స్ డే వేడుకలు



**ఇబ్రహీంపట్నం, జులై 01 (వార్తా ప్రభ ప్రతినిధి):**వైద్యుల సేవలు వెలకట్ట లేనివని అలాంటి వైద్యులను గౌరవించడం అందరి బాధ్యతని తెలిపారు కాచవరం పాఠశాల ఉర్దూ ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇర్ఫాన్ పాషా. జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నిమ్రా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఇర్ఫాన్ పాషా మాట్లాడుతూ భవిష్యత్ వైద్యులను సన్మానించడం సంతోషకరమని తెలిపారు. వైద్య విద్యపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైద్య విద్య అభ్యసించడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడవచ్చు అని, ప్రాణాలను కాపాడడం ఒక గొప్ప అవకాశమని, తమ వంతు కృషి సమాజానికి చేయాలని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో హాజరైన నిమ్రా మెడికల్ కళాశాల బృందంలోని డాక్టర్ వినయ్ బాబు, డాక్టర్ కుమారస్వామ, డాక్టర్ ప్రభాత్, తదితరులు పాల్గొన్నారు.